హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.peoplesnews.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 201 మంగళవారం, ఏప్రిల్ 01, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



విలేకరులు కావలెను

పీపుల్స్ న్యూస్ దినపత్రిక

9866330400




●గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం ●సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

**హైదరాబాద్,మార్చి31:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ

వివరాలు 2లో

# హెచ్‌సియూ భూములు వేలం తగదు

- పర్యావరణహితం కోసం వాటిని కాపాడాలి
- ప్రభుత్వానికి ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి సూచన
- మొండిగా వెళితే అడ్డుకుంటామన్న ఈటెల



**హైదరాబాద్,మార్చి31:** హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు వేలం వేయాలనన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తప్పు పట్టారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని

వివరాలు 2లో

# హెచ్‌సియూ భూములు అన్యాక్రాంతం చేయొద్దు

●రిజిస్ట్రార్ కీలక ప్రకటన

**హైదరాబాద్,మార్చి31:** గచ్చిబౌలి భూములపై హెచ్‌సీయూ రిజిస్ట్రార్ సోమవారం కీలక ప్రకటన చేశారు. యూనివర్సిటీ- భూమిని అన్యాక్రాంతం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పర్యావరణం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీకి కేటాయించిన భూమిని బదిలీ చేయాలి అంటే విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగుతుందని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. 2024 జూలైలో

వివరాలు 2లో

# 2న ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా

- 42శాతం రిజర్వేషన్ల ఆమోదానికి డిమాండ్
- ధర్నాలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- ధర్నా కోసం ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి, భట్టి

**హైదరాబాద్,మార్చి31:** తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నాకు పిలుపు నిచ్చాయి. ఈ మహాధర్నాలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్యలు పాల్గొని సంఘీభావం తెలియజేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కూడా ఇందులో పాల్గొననున్నారు. తెలంగాణ శాసనసభలో ఇటీవల బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చట్టాన్ని 9వ



షెడ్యూల్‌లో చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలను వివరిస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నట్లు- తెలంగాణ కాంగ్రెస్ బృందం ప్రకటించింది. బీసీ సంక్షేమ సంఘాలతో కలిసి మహాధర్నా చేపట్టి, పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల కోసం



# రంజాన్ రోజు విషాదం

- ఊరచెరువులో పడి తండ్రీ తనయుల మృతి

**ఖమ్మం,మార్చి31:** బోనకల్ మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో రంజాన్ పండుగ రోజు ఓ ముస్లిం కుటుంబంలో తండ్రి, తనయుల మృతితో విషాదం నెలకొంది. తమ ఇంటిపక్కనే ఉన్న ఊర చెరువు వారి పాలిట మృత్యుకౌగిలిగా మారి వారిద్దరిని బలితీసుకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఊర చెరువు పక్కనే పఠాన్ ఇసూబ్ ఖాన్ (75) ఇల్లు నిర్మించుకొని కాపురం ఉంటు-న్నాడు. ఆయనకు ముగ్గురు కుమారులు. వీరిలో పెద్ద కుమారుడు, చిన్న కుమారుడు ఖమ్మంలో ఉంటు-ండగా రెండో కుమారుడు కరీముల్లాఖాన్ తండ్రితో ఉంటు-న్నాడు. రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన నమాజ్‌కు తండ్రీతనయులు వెళ్ళివచ్చారు. ఆ తరువాత సాయంత్రం 4 గంటల సమయంలో మానసికస్థితి సరిగ్గాలేని

వివరాలు 2లో

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,మార్చి31:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ



రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజే శారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ

వివరాలు 2లో

# ముస్లింలకు కెసిఆర్ రంజాన్ శుభాకాంక్షలు



హైదరాబాద్,మార్చి31(ఆర్ఎన్ఎ):ఇస్లాం మతస్తుల పవిత్ర మాసం రంజాన్ పర్వదినాల ముగింపు 'ఈద్ ఉల్ ఫితర్' సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో కూడిన ఉపవాస దీక్షలు దైవ ప్రార్థనలతో ప్రశాంతమైన చిత్తంతో రంజాన్ మాసాన్ని పవిత్రంగా

వివరాలు 2లో

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

- నాయకత్వ మార్పు తప్పదు
- ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదే
- మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై సంజయ్ రౌత్




వివరాలు 2లో

# హైదరాబాద్ నగర భవిష్యత్ కోసం హెచ్‌సీయూ విద్యార్థులు పడుతున్న ఆరాటం గొప్పది : కేటీఆర్



**హైదరాబాద్,మార్చి31:** హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి

వివరాలు 2లో

మంగళవారం,
ఏప్రిల్ 01, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## హెచ్‌సియూ భూములు అన్యాక్రాంతం చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ భూమి ఎలా ఉందని ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని తేల్చిచెప్పారు. హద్దులు అంగీకరించినట్లు టీ-జీఐఐసీ చేసిన ప్రకటనను ఖండించారు. ఇప్పటి వరకూ భూమి సరిహద్దులు గుర్తించలేదని అన్నారు. ఈ విషయంపై హెచ్‌సీయూకు సమాచారం ఇవ్వలేదని రిజిస్ట్రార్ తెలిపారు. భూమిని కేటాయించడంతో పాటు- పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి కూడా ప్రభుత్వాన్నికోరతామని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ తెలిపారు. ఇటీ-వల పత్రికల్లో వచ్చిన టీ-జీఐఐసీ ప్రకటనను కూడా ఖండించారు.

## రంజాన్ రోజు విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తండ్రి గేటు తీసుకొని చెరువులోకి దిగాడు. ఈత రాని తన తండ్రి చెరువులోని పెద్ద గుంతలో దిగటంతో గమనించిన తనయుడు కరీముల్లా ఖాన్ (45) తండ్రిని కాపాడే ప్రయత్నంలో కాలు జారి తండ్రి పడిన గుంతలోనే పడి మృతి చెందాడు. నిత్యం జనం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో ఈ ఇద్దరు చెరువు గుంతలో పడిన విషయాన్ని బోనకల్ నుండి రాయన్నపేట వెళ్లే ఓ మహిళ చూసి కేకలు వేసింది. అదే గ్రామానికి చెందిన కాలసాని అయితం, మరీదు వీరబాబు అనే యువకులు చెరువులోకి దిగి తండ్రీ కొడుకులను బయటకు తీసుకువచ్చారు. ప్రాణంతో ఉన్నారేమోనని ప్రయత్నించిన గ్రామస్థులకు నిరాశే ఎదురైంది. అప్పటికే వారిద్దరూ మృతి చెందటంతో వారి కుటుంబంతోపాటు- గ్రామంలో విషాదం నెలకొంది.

## హయత్‌నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్,మార్చి31:**హయత్‌నగర్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం డివిజన్ పరిధిలోని పి అండ్ టీ కాలనీ దుర్గ స్క్రాప్ దుకాణంలో సాయంత్రం పెద్దపెద్ద మంటలతో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురైయ్యారు. ఫైర్, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన 3 ఫైర్ ఇంజన్‌లు రావడంతో ఫైర్ సిబ్బంది 3 గంటలకు పైగా కష్టపడి మంటలను అదుపులోకి తీసుకున్నారు. భారీగా అస్తి నష్టం జరిగి ఉండవచ్చని అధికారుల అంచనా. కాలనీ పక్కనే స్క్రాప్ దుకా ణం ఇండ్ల మధ్యలో ఉండడంతో సిబ్బంది మంటలు అదుపు చేసే వరకు ఏలాంటి ప్రమాదం సంభవిస్తోందని కొంత మేర కాలనీ వాసులు భయాపడాల్సి వచ్చింది. కార్యక్రమంలో హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నాగారాజు గౌడ్, ఎసైలు సిబ్బంది తదితరులు

## ముస్లింలకు కెసిఆర్ రంజాన్ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

జరుపుకోవడం ద్వారా సమాజంలో శాంతి సౌభ్రాతృత్వ భావనలు ఫరిఢవిల్లుతాయని అన్నారు. భిన్న మతాల సంప్రదాయాలతో కూడిన జీవన విధానం, గంగా జమున తెహజీబ్‌కు తెలంగాణ నేల నిలయమని వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమ కాలం నుంచి స్వరాష్ట్రంలో సాగిన పదేండ్ల ప్రగతి పాలన దాకా ముస్లిం మైనారిటీలను తాము ప్రధాన భాగస్వాములను చేశామని తెలిపారు. విద్యా తదితర రంగాల్లో ముస్లింల అభివృద్ధి, సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, వినూత్న కార్యక్రమాలను కెసిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అన్ని మతాలను గౌరవిస్తూ మతసామరస్యానికి కాపాడుతూ, రాజ్యాంగం అందించిన లౌకికవాద విలువలను అమలుచేస్తూ, నాటి తొలి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన కార్యాచరణ నూతన తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో దేశానికే ఆదర్శంగా నిలిపిందని అన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షి స్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటిక ప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## హెచ్‌సియూ భూములు వేలం తగదు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఇతోధికంగా తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం.. విద్యార్థులను అణచివేయడం.. చెట్లను నరికివేయడంతోపాటు- పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ తరహా చర్యలను తెలంగాణలో కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలోని వందలాది ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం వేలం వేయడం ద్వారా ఆ ప్రాంతంలోని గొప్ప వృక్షజాలంతోపాటు- జంతుజాలాన్ని నిర్లక్ష్యంగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన జాతీయ పక్షులు - నెమళ్ళు అర్ధరాత్రి ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నప్పుడు వాటి కేకలు వినడం హృదయ విదారకంగా ఉందన్నారు. హెచ్‌సియు వంటి ప్రఖ్యాత సంస్థలను ఆక్రమించుకుంటూనే..విద్యార్థుల గొంతులను దారుణంగా నొక్కేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి నాలుగు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఈ భూమల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను ఉప సంహరించుకోవాలని బిజపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్‌సియూ భూములు అమ్మి అప్పులు కట్టాలనే నీచమైన ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిన ప్రముఖ విశ్వవిద్యాలయంలో రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ- భూముల వేలాన్ని విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళుతోందని అన్నారు. హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చిందని అన్నారు. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారు తుందని అన్నారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో ప్రతి నిర్ణయం ప్రజాకటకం, ప్రజా వ్యతిరేకమైనదేనని తెలిపారు. విద్యార్థుల మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వారికి సంఘీభావం తెలుపుతున్నామని, అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఈటల హెచ్చరించారు. ఇకనైనా విశ్వవిద్యాలయం భూములు అమ్మకూడదని ఆయన డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ నగర భవిష్యత్ కోసం హెచ్‌సీయూ విద్యార్థులు పడుతున్న ఆరాటం గొప్పది : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.**హెచ్‌సీయూ విద్యార్థులకు సెల్యూట్ చేస్తున్నాం..**'ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థులపైన, యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి ? అంటూ డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. **భవిష్యత్‌కు కొత్త భరోసా,,,** 'సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నదొ౹21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు. ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. 45వేల ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం సమాధానం చెప్పాలి' అంటూ డిమాండ్ చేశారు. అడ్డమొచ్చిన విద్యార్థులను ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది అంటూ ధ్వజమెత్తారు.

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్




- నాయకత్వ మార్పు తప్పదు
- ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదే
- మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై సంజయ్ రౌత్

**ముంబై,మార్చి31:** జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బిజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటు న్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటు న్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు.

## జర్నలిస్ట్ జిలుకర తిరుమల్ ను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని,ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి** :జనగామ జిల్లా: పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన 6 వెలుగు దిన పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న జిలుకర తిరుమల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది జర్నలిస్ట్ కాలనీలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుం టుండగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు.విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు.వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, మండల నాయకులు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్,మాదాసు హరీష్, గోనె మహేందర్.రెడ్డి,పోగు.శ్రీనివాస్,మేడారపు సుధాకర్,బండిపెల్లి మనమ్మ తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు డి,జె,ఎఫ్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఆర్థిక సాయం



**ఎండపల్లి** :తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డిజెఎఫ్)ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఆర్థిక సాయం అందజేశారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన బిట్టుకు తిరుపతికి ఇద్దరు పిల్లలు.పాప వర్షిని ప్రస్తుతం ఐదో తరగతి బాబు అశ్విత్ రెండవ తరగతి. మారేడుపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు.వీరికి ఇటీవలే తల్లి దూరమ యింది.పిల్లలకు తల్లి దూరమైందనే బాధతో తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. అనాథలుగా మారిన పిల్లలు సహాయం కోసం ఎదురుచూపులు అనే పోస్ట్ సోషల్ మీడియ వేదికగా వీక్షించిన డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డిజెఎఫ్)యూనియన్ ఎండపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు స్పందించి డి జె ఎఫ్ సంఘం పాత్రికేయుల తరపున సోమవారం చిన్నారులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఎవరైనా ఆర్థిక సహాయం అందించాలనుకున్న దాతలు శేఖర్ 9849111504 నెంబర్ కి ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం అందించాల్సిందిగా చిన్నారులు వేడుకుంటున్నారు.

## ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం



**మద్దూరు, ( మార్చి 30) :** విశ్వా వసు సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉగాది పండుగను పురస్కరి ంచుకొని ఇంటిల్లిపాది వేకువ జామునే నిద్ర లేచి ఇంటిని శుభ్రపరిచి పిండి వంటలను చేసు కొని నూతన వస్త్రాలను ధరించి ఇంటి దేవతలకు, గ్రామ దేవతలకు నైవేద్యాన్ని సమర్పిం చుకున్నారు. అనంతరం చెట్లకు ఊయల వేసుకుని తొక్కుడు బిళ్ళ ఆడారు. సాయంత్రం దేవా లయాల దగ్గర ఏర్పాటుచేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో హాజరయ్యారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని హైదరాబాదులో ఏప్రిల్ 8న జరుగు ధర్నాను జయప్రదం చేయాలని

**అమ్మపురం గ్రామంలో.న్యూడెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ**




**తొర్రూర్** :చత్తీస్ ఘడ్ లో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని,నక్సలైట్లపై బూటకపు ఎన్కౌం టర్లను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో . భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ప్రజా ధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.తొర్రూరు డివిజన్ కమిటీ .ఆధ్వర్యంలో. పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ .తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న.ప్రసంగిస్తూ జెల్ జంగిల్ జమీన్ హమారా హాయ్ అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచత పోరాటంపై క్రూర మరణకాండము నిర్వహించాలని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. ఆదివాసీల జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాల విరుద్ధంగా తాము ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తున్నారు.ఆదివాసీల సంపద అయిన అడవి పై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న 83 రకాల ఖనిజ సంపద ను దోచుకోవడం కోసం వారికి అడ్డుస్తున్న ఆదివాసీలను ఆదివాసుల కోసం పోరాడే వారిని ప్రశ్నించే వారిని క్రూర నిర్బంధంతో ఎన్కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని వారన్నారు. ఆదివాసీల హక్కు అయినా ఐదవ షెడ్యూల్లో వారి పర్మిషన్ లేకుండా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని హతమారుస్తున్నాయని వారి సంపదను దోచుకుంటున్నాయని ఆదాని అంబానీ కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం పదివేల సైన్యంతో గ్రామాలపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారని వీటిని వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామికవాదులు పోరాడాలని వారు. పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దొనికే ఎల్లయ్య సోమయ్య నాగమ్మ సోమక్క దర్గయ్య ఏసోబు. లక్ష్మి నారాయణ ఉప్పలమ్మ మంగమ్మ ఉపేంద్ర కేతమ్మ.తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు



**మద్దూరు, (మార్చి 31) :**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరి ంచుకొని నెల రోజులు ఉపవాస దీక్ష చేపట్టి ఆదివారం నెలవంక కనపడడంతో సోమ వారం రోజు మద్దూరు పట్టణంతో పాటు కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈద్గాల దగ్గర రంజాన్ పర్వ దినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో నమాజు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు అల్లా చూపిన శాంతి, ప్రేమ మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఒకరిఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టులను ఖండిస్తున్నాం, సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు




**మణుగూరు** :హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన సుమారు 400 ఎకరాల భూములను తెలంగాణ ప్రభుత్వం అమ్ముకోవాలని చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై అమానుషంగా దాడులు చేయడాన్ని, విద్యార్థుల అరెస్టులను సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. బేషరతుగా విద్యార్థి నేతలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబ శివరావు మాట్లాడుతూ వర్సిటీ భూములు విద్యా అవసరాలకు మాత్రమే వినియోగించాలని ఉద్యమిస్తున్న విద్యార్థులను పోలీసు యంత్రాంగంతో అణిచివేయాలని చూడడం కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకమని అన్నారు. విద్యా సంస్థల భూములు విద్యార్థుల విద్యా సంబంధ అవసరాలు తీర్చడానికి మాత్రమే కేటాయించారని అన్నారు. ప్రభుత్వాలకు ఆదాయం లేకపోతే భూములు అమ్ముకోవాలని భావించడం అవివేకమైన చర్య అని స్పష్టం చేశారు. దేశ భవిష్యత్ ను నిర్మించే శాస్త్రవేత్తలు, మేధావులు, మానవ వనరులను, పౌరులను అందించే వర్సిటీ భూములను అమ్ముకొని ప్రభుత్వం నడపాలని చూడటం దారుణమని అన్నారు. పార్టీ అగ్ర నేతలు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్ముకోవాలని చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పై స్పందించాలని కోరారు. విద్యార్థులను అందులోనూ మహిళా విద్యార్థులను అమానుషంగా ఈడ్చుకెళ్తూ అరెస్టులు చేస్తున్న విధానాన్ని ఆయన స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వర్సిటీ భూములు అమ్ముకోవాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ అంశంలో తన స్టాండ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.
హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు తెలుపుతోందని తెలిపారు. అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని, వర్సిటీ భూములను గుంజుకోవాలనే ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులు అందరూ దరఖాస్తు చేయుకోవాలి




**నారాయణపేట్ జిల్లా** :రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశిం చారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ వి సీ మందిరం నుంచి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ కలీల్, శామిమ్ సుల్తానా ఉర్దూ గ్రేడ్ టు అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రాజు యువ వికాస పథకానికి ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తు చేసుకునేటట్లు అధికారులు సహకరించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క**



**భద్రాచలం** :రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లోఐటీడీఏ కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా ఎంపీడీవో అధికారులను ఆదేశించా మన్నారు. నిరుద్యోగులైన గిరిజన యువత ఆన్లైన్ లో దరఖా స్తులు చేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణంపై మంత్రి తుమ్మల వాస్తవాలు వెల్లడించాలి

**ప్రాజెక్టు నిర్మాణానికి తగిన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలి**

**నీళ్ళ కేటాయింపులో జిల్లాకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం**

**గోదావరికి గండి ఎందుకు పెట్టారు..?**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**




**/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదనీ జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
సాగునీటి కోసం జిల్లా వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సిపిఎం సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదని ప్రాజెక్టు నిర్మాణంపై మంత్రి తుమ్మల వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సోమవారం మంచికంటి భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తుమ్మల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగంలో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న వాస్తవాలు వెలికి తీయడం కోసం సిపిఎం జిల్లా నాయకత్వంతో కలిసి సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్న కుమ్మరిగూడెం నుంచి జూలూరుపాడు వరకు ప్రాజెక్టు పంప్ హౌస్ లు కాల్వలు పరిశీలించామని తెలిపారు. ఈ సందర్భంగా వెల్లడైన వాస్తవాలు ఇలా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదని మద్యలోనే అయిపోయిందని చెప్పారు. రిజర్వాయర్ లేదని అన్నారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గోదావరి నదికి గండికొట్టించి నీటిని సీతారామ కాలువకు మళ్లించారని తెలిపారు. ఈ నీళ్ళు దుమ్ముగూడెం ఆనకట్ట వల్ల హెవీ వాటర్ ప్లాంట్ మిషన్ భగీరథ సింగరేణి అవసరాల కోసం నిల్వ ఉన్నవి గండి కొట్టడం వల్ల ఇప్పుడు పూర్తిగా అడుగంటి పోయాయి తాగునీటికి కూడా కష్టాలు వస్తాయన్నారు. ముఖ్యమంత్రిని తీసుకువచ్చి హడావుడిగా ప్రారంభించింది పంప్ హౌస్ లు మాత్రమేననే తెలిపారు.
గోదావరి జలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఇవ్వడానికి ఎటువంటి పనులు చేపట్టలేదన్నారు. భద్రాచలం పినపాక కొత్తగూడెం ఇల్లందు నియోజకవర్గాలకు నీళ్ళు రాకుండా కుట్ర చేసి డిజైన్ మార్చారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కాకుండా గోదావరి జలాలు ఆంధ్ర ప్రాంతానికి తరలించే కుట్ర దాగి ఉందని అన్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం పునరావాసం పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. జూలూరుపాడు వినోబా నగర్ నుంచి సాగర్ కాలువకు నీటిని అక్రమంగా మళ్లించడం కోసం హడావుడిగా కాలువలు తవ్వారని ఈ విషయాలు తాము గుర్తించామని ఆయన తెలిపారు.
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చెరువులకు పిల్ల కాల్వల ద్వారా అనుసంధానం చేస్తూ సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు కునీళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ 12న కొత్తగూడెంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా రైతాంగం మొత్తం కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిపిఎం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దైవదర్శనం కోసం వస్తే సామూహిక అత్యాచారం..



**కర్నూలు:**దారుణ నేరం వెలుగు చూసింది. తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లాలో ఒక ఆరాచక ఘటన చోటు చేసుకుంది. దైవ దర్శనం కోసం వచ్చిన మహిళపై ఎనిమిది మంది సామూహిక అత్యాచారానికి పాల్పడిన వైనం వెలుగు చూసింది. ఆమెతో ఉన్న వ్యక్తిపై దాడి చేసి.. అతడ్ని బంధించి.. బాధితురాలిపై గ్యాంగ్ రేప్ నకు పాల్పడ్డారు. అసలేం జరిగిందంటే.. నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట ఆంజనేయస్వామి దేవాలయానికి మొక్కులు తీర్చుకోవటానికి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన బాధితురాలు బంధువుతో కలిసి శనివారం సాయంత్రం వచ్చారు.దైవదర్శనం అనంతరం ఆ రాత్రి అక్కడే నిద్రపోవాలని భావించారు. దైవసన్నిధిలో నిద్ర చేస్తే సమస్యలు తీరతాయన్న నమ్మకం గురించి తెలిసిందే. ఈ క్రమంలో సదరు యువతి కాలక్రత్యాలు తీర్చుకోవటం కోసం సమీపంలో ఉన్న గుట్ట ప్రాంతంలోకి వెళ్లారు. అక్కడ మాటు వేసిన యువకులు ఆమెను అటకాయించారు.

ఆమె వెంట వచ్చిన బంధువుపై దాడి చేసి చేతులు కట్టేశారు. యువతిని బలవంతంగా సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా గుర్తించారు. ఈ దారుణ ఉదంతం గురించి సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. నిందితులు ఎనిమిది మంది ఊర్కొండపేట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ దారుణానికి పాల్పడిన ఎనిమిది మందిలో ఆరుగురిని అదుపులోకి తీసుకొన్నారు. మిగిలిన ఇద్దరి కోసం గాలింపులు చేపట్టారు. అదుపులో ఉన్న ఆరుగురిని పోలీసులు విచారిస్తున్నారు. బాధితురాలి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు చెబుతున్నారు.

## రాష్ట్రంలో ఆ 4 రోజులు వర్షాలే వర్షాలు



**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపో తున్నాయి. ఉదయం నుంచే ఎండలు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే బెంబేలెతి_్తపోతున్నారు. ఓవైపు ఎండలు, మరోవైపు వడగాల్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు అందించింది.భూమి ఉపరితలం వేడెక్కిన కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఏప్రిల్ 1 నుంచి 3 వరకు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే ఏప్రిల్ 4 నుంచిభూ ఉపరితలం వేడక్కడం కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్?వాతావరణ కేంద్రం తెలిపింది. ఏప్రిల్1 తేదీ నుంచి మూడో తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఏప్రిల్?4వ తేదీన వర్ష ప్రభావం తక్కువగా ఉంటుందని ఐఎండీ తెలిపింది. మరోవైపు భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 3-4 డిగ్రీల మేర తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని హైదరాబాద్?వాతావరణ కేంద్రం తెలిపింది.ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, వికారాబాద్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం అధికంగా ఉందని తెలిపింది. ఆయా జిల్లాల్లోని పలుచోట్ల ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## హైదరాబాదీలు అటు వెళ్తే 'టోలు' వలుస్తారు



**హైదరాబాద్ :**హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలను పెంచారు. రేపటి నుంచి (ఏప్రిల్ 1) పెరిగిన ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలు అమలులోకి రానున్నాయి. ఈ మేరకు ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ ప్రకటిం చింది. నిత్యం వేలాది వాహనాలు ప్రయా ణం చేసే ఓఆర్ఆర్ నిర్వహణలో భాగంగా ఈ ఛార్జీలు పెంచినట్లు వెల్లడించింది. అటు హైదరాబాద్ - విజయవాడ టోల్ ప్లాజా ల వద్ద రసుము తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంటే.. ఇటు హైదరాబాద్ ఓఆర్ఆర్ పైన ఛార్జీలు పెంచటం పైన భిన్నాభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నారు. పెంపుదల వివరాలను సంస్థ వెల్లడించింది.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలను పెంచారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై టోల్ ఛార్జీలను పెంచుతున్నట్లుగా ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటె డ్ సంస్థ వెల్లడించింది. రేపు (ఏప్రిల్ 1) నుంచి పెరిగిన ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలు అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది. హెచ్ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్?(హెచ్‌జీ సీఎల్) నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఐఆర్‌బీ సంస్థ గత సంవత్సరం 30 ఏళ్లకు లీజుకు తీసుకుంది. ఒప్పందం సమయంలో ప్రతీ ఏటా టోల్ ఛార్జీలను పెంచుకొనే వెసులుబాటు సంస్థకు అప్పగించారు.హైదరాబాద్ - విజయవాడ మధ్య జాతీయ రహదారి పై ప్రయాణం చేసే వాహన దారులకు ఈ అర్ధరాత్రి నుంచి టోల్ రుసుము తగ్గనుంది. ఈ మేరకు కొత్త ధరలను ఖరారు చేసారు. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఎన్‌హెచ్ఏఐ ప్రకటించింది. చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం, కొర్ల పహాడ్, ఏపీలో చిల్లకల్లు (నందిగామ) వద్ద టోల్ ప్లాజాలు ఉన్నాయి. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యానులకు ఒక వైపు ప్రయాణానికి రూ 15, ఇరు వైపులా రూ 30, వాణిజ్య వాహనాలకు ఒక వైపుకు రూ 25 నుంచి రెండు వైపులా కలిపి రూ 40 అమల్లోకి రానుంది.

## తెలంగాణాలో భరించలేని ఉక్కపోత.. కారణమిదే!

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో భిన్న వాతావరణం చోటు చేసుకుంటుంది. గతానికి భిన్నంగా విపరీతమైన చెమట, జిడ్డు చిరాకుకు గురిచేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెల ముగియటంతో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రం అంతా ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. ఇంకా రెండు రోజులు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.తెలంగాణాలో భరించలేని ఉక్కపోతఇదిలా ఉంటే రాష్ట్రంలో 16 జిల్లాలలో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా జగిత్యాల జిల్లా గోధూరులో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. సాధారణం కంటే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇది ఇలా ఉంటే రాష్ట్రమంతా ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. గాలిలో తేమశాతం పడిపోవ దంతో తీవ్రమైన వేడితో ప్రజలు అల్లాడి పోతున్నారు.ఎండ తీవ్రత ఎంత ఉన్నా, ఉష్ణోగ్రతలు గరిష్టంగా నమోదైనప్పుడు కూడా గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉక్కపోత సమస్య పెద్దగా ఉండేది కాదు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉక్కపోత సమస్య మొదటి నుంచి తీవ్రంగా ఉంది. కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా వాతావరణం మారుతుంది. తేమ శాతం పడిపోవడంతో ఒళ్లంతా జిడ్డుగా చిరాకుగా అనిపిస్తుంది.గాలిలో తేమశాతం ఎక్కువగా ఉంటే కొంత చల్లదనం ఉంటుంది. తేమశాతం ఎక్కువ లేకపోతే వేడి ఎక్కువగా అనిపిస్తుంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలోనే అతి తక్కువ తేమశాతం హైదరాబాద్ లో నమోదయింది. హైదరాబాదులో 26% మాత్రమే తేమ నమోదు కావడం ఆందోళన కలిగిస్తుంది. దీనికి పర్యావరణ కాలుష్యమే కారణమని ప్రధానంగా భావిస్తున్నారు.ఇక ఆదిలాబాద్ లో గాలిలో తేమ శాతం 27 శాతం, మహబూబ్నగర్లో 30% నల్గొండ 31 శాతం, భద్రాచలంలో 35%, ఖమ్మం లో 41 శాతం, రామగుండం, హనుమకొండలో 44%, నిజామాబాద్ ల 46% నమోదయింది. కాగా నేటి నుంచి పలు శాఖ సూచించింది.

# లగ్జరీ ఇళ్ల కోసం ఎన్ని వందల కోట్లు అయినా



**హైదరాబాద్ :**భారతదేశంలో విలాసవంతమైన ఇళ్లకు డిమాండ్ పెరుగుతోంది. ఖరీదైన ఇళ్ల కోసం ఎన్ని వందల కోట్లు పెట్టడానికైనా వెనుకాడడం లేదు. ఈ విషయంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ మంచి జోష్ లో ఉంది.. ముఖ్యంగా అత్యంత ఖరీదైన గృహాల అమ్మకాలు గత ఏడాది రికార్డు స్థాయికి చేరుకున్నాయి. 2024లో ఒక్కోటి రూ. 100-200 కోట్లకు పైగా విలువ చేసే 25 విలాసవంతమైన ఇళ్లు అమ్ముడుపోయాయి. వీటి మొత్తం విలువ అక్షరాలా రూ. 3,652 కోట్లు. ఇది గత రికార్డులను అధిగమించిందని ఒక నివేదిక వెల్లడించింది.అల్ట్రా-హై నెట్ వర్త్ వ్యక్తుల సంఖ్య పెరుగుతుండటంతో ఈ ఊపు ఆగేలా కనిపించడం లేదు. 2025 మొదటి రెండు నెలల్లోనే నాలుగు విలాసవంతమైన ఇళు ్ల అమ్ముడుపోయాయి. వీటి మొత్తం విలువ రూ. 850 కోట్లు. ఈ అద్భుతమైన వృద్ధి గత సంవత్సరాలతో పోలిస్తే చాలా ఎక్కువ. 2023లో రూ. 2,259 కోట్ల విలువైన 14 విలాసవంతమైన ఇళ్లు, 2022లో రూ. 1,583 కోట్ల విలువైన 10 ఇళ్లు అమ్ముడయ్యాయని జెఎల్ఎల్ ఇండియా నివేదిక తెలిపింది.గత మూడేళ్లలో ముంబై , ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో ఒక్కోటి రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన 49 విలాసవంతమైన ఇళ్లు అమ్ముడయ్యాయి. "అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు.. సంపన్న కొనుగోలుదారుల నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా భారతదేశ విలాసవంతమైన రియల్ ఎస్టేట్ మార్కెట్ వృద్ధికి ఈ విలాసవంతమైన గృహాల అమ్మకాల పెరుగుదల నిదర్శనం" అని జేఎల్ఎల్ సంస్థ చేసిన సర్వేలో పేర్కొంది.

ఈ ప్రత్యేకమైన గృహ కొనుగోలుదారులు ఈ విలాసవంతమైన నివాసాలలో మొత్తంగా రూ. 7,500 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఇందులో సగం (రూ. 3,652 కోట్లు) ఒక్క 2024లోనే పెట్టుబడి పెట్టారు. రూ. 100 కోట్లకు పైగా ధర పలికిన 49 ఇళ్లలో ముంబై వాటా 69 శాతంగా ఉంది. ఇప్పుడు బంగ్లాల (35 శాతం) కంటే అపార్ట్‌మెంట్‌లే (65 శాతం) విలాసవంతమైన విభాగంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. చాలా లావాదేవీలు రూ. 100-200 కోట్ల మధ్య జరిగాయని జేఎల్ఎల్ ఇండియా తెలిపింది.గతంలో ఉన్న అభిప్రాయాలకు విరుద్ధంగా బంగ్లాలు - విల్లాలు వంటి స్వతంత్ర గృహాలు మాత్రమే అత్యంత ఖరీదైన నివాసాలకు చిహ్నం కాదు. ప్రత్యేకమైన రిసార్ట్ లాంటి సౌకర్యాలు.. గోప్యతను కలిగి ఉన్న అద్భుతమైన అపార్ట్‌మెంట్‌లతో విలాసవంతమైన జీవనశైలిని పునర్నిర్వచించేందుకు ఆకాశమే హద్దుగా ఎన్ని వందల కోట్లు పెట్టి కొనడానికైనా విలాసవంతులు వెనుకాడడం లేదు. ఇదే డిమాండ్ పెరగడానికి కారణం..ఇటువంటి ఎత్తైన అపార్ట్‌మెంట్‌లు ఈ ప్రత్యేక విభాగంలో ప్రత్యేకమైన నివాస అనుభవాన్ని అందిస్తాయి. "మా విశ్లేషణ ప్రకారం.. గత మూడేళ్లలో జరిగిన మొత్తం ఒప్పందాలలో రూ. 100 కోట్లు.. అంతకంటే ఎక్కువ ధర కలిగిన అపార్ట్‌మెంట్‌ల వాటా 65 శాతం కాగా బంగ్లాల వాటా మిగిలిన 35 శాతం" అని నివేదిక పేర్కొంది."అయితే కొన్ని ఆస్తులు ఈ ధర కంటే ఎక్కువ పలికాయి. వాటి ధర రూ. 200-500 కోట్ల మధ్య ఉంది" అని జేఎల్ఎల్ ఇండియా చీఫ్ ఎకనామిస్ట్ , రీసెర్చ్ అండ్ ఆర్ఈఐఎస్ హెడ్ సమంతక్ దాస్ అన్నారు. గత 3 సంవత్సరాలలో రూ. 100 కోట్లు , అంతకంటే ఎక్కువ ధర కలిగిన అపార్ట్‌మెంట్‌లలో చాలా వరకు 10,000 - 16,000 చదరపు అడుగుల (సూపర్ బిల్ట్-అప్ ఏరియా) పరిధిలో ఉన్నాయి.వివిధ మార్కెట్ అంచనాల ప్రకారం.. 2023తో పోలిస్తే 2024లో భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇటీవలి కాలంలో భారతదేశంలో పెరుగుతున్న సంపన్నులు ఈ ఆస్తులను చురుకుగా కొనుగోలు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు ఇటువంటి ప్రతిష్టాత్మకమైన గృహాలను అభివృద్ధి చేయడానికి వస్తుండటంతో ఈ పరిమిత సంఖ్యలో ఉన్న యూనిట్ల డిమాండ్ స్థిరంగా ఉండే అవకాశం ఉంది అని జేఎల్ఎల్ తెలిపింది.

# అడ్రస్ లేని కాకాణి.. హైదరాబాద్ వెళ్లిన నెల్లూరు పోలీసులు

**నెల్లూరు :**మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో ఉన్నారా? అక్రమ మైనింగు కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కాకాణి పోలీసు విచారణ నుంచి తప్పించుకుతిరుగుతున్నారని చెబుతున్నారు. ఉగాది రోజున కాకాణి ఇంటికి వెళ్లిన పోలీసులు ఆయన అందుబాటులో లేకపోవడంతో గోడకు నోటీసులు అంటించిన విషయం తెలిసిందే. ఆ నోటీసుల మేరకు సోమవారం కాకాణి పోలీసు విచారణ ఎదుర్కోవాల్సివుంది. అయితే నెల్లూరులో ఆయనకు చెందిన మూడు ఇళ్లకు తాళాలు వేసివుండటంతో కాకాణి ఎక్కడికి వెళ్లారనేది మిస్టరీగా మారింది. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు నెల్లూరు పోలీసులు హైదరాబాద్ పయనమైనట్లు చెబుతున్నారు.తనపై ఎన్నికేసులు పెట్టినా తగ్గేదేలే అంటూ రెండు రోజుల క్రితమే పోలీసులకు సవాల్ విసిరిన కాకాణి, ఒక కేసులో నోటీసు జారీ అయ్యేసరికి జడసుకుని పారిపోయారని టీడీపీ విమర్శిస్తోంది. నెల్లూరులో అక్రమ మైనింగుపై పోలీసు కేసు ఎప్పుడో నమోదైంది. అయితే



ఇందులో కొత్తగా కాకాణి పేరు చేర్చడమే రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. తనపై కేసు నమోదు చేసి అరెస్టు చేసేందుకు రంగం సిద్ధమవుతుందని తెలుసుకున్న వెంటనే కాకాణి అండర్ గ్రౌండ్ కి వెళ్లిపోయారని అంటున్నారు. ఆయన, ఆయన వ్యక్తిగత సహాయకుల ఫోన్లు సిచ్ఛాఫ్ వస్తోందని చెబుతున్నారు. పోలీసులు నోటీసులు పట్టుకుని వస్తున్నారని తెలిసిన వెంటనే కాకాణి ఎవరికీ కనిపించకుండా పోయారని ప్రచారం జరుగుతోంది. కాకాణి ఇంటికి తాళాలు వేసి ఉండటంతో పోలీసులు గత్యంతరం లేక ఆయన గోడకు నోటీసులు అంటించారు.సోమవారం విచారణకు రావాల్సిన కాకాణి ఆ పనిచేయకపోవడంతో పోలీసులు రెండో నోటీసు జారీ చేశారు. మంగళవారం ఏప్రిల్ 1వ తేదీన విచారణకు రావాల్సిందిగా ఆ నోటీసులో సూచించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రమ్మంటూ ఆ నోటీసులో పేర్కొన్నారు. ఒకవేళ విచారణకు డుమ్మాకొడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సివస్తుందని హెచ్చరించారు. అక్రమ మైనింగు, రవాణాతోపాటు నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలు వినియోగించారనే అభియోగాలు కాకాణిపై నమోదయ్యాయి. పొదలకూరు పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో పోలీసుల తదుపరి యాక్షన్ ఆసక్తి రేపుతోంది.

# పెను విషాదం... ప్రార్థనలు చేస్తూనే 700 మంది సజీవ సమాధి



**థాయిలాండ్ :**గతవారం మయన్మార్, థాయిలాండ్ లలో వరుసగా సంభ వించిన భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రకంపనల ధాటికి మయన్మార్ లో భారీగా ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించింది. ఈ క్రమంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ సందర్భంగా తాజాగా పెను విషాదానికి సంబంధించి షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది.అవును... రంజాన్ శుక్రవారం వేళ ముస్లింలు ప్రార్థనలు చెస్తుండగా ఓ ఘోర విపత్తు చోటుచేసుకోవడంతో.. దేశవ్యాప్తంగా 700 మంది శిథిలాల కింద సజీవ సమాధి అయినట్లు తెలుస్తోంది. గతవారం సంభవించిన భూకంపం కారణంగా వందల సంఖ్యలో భవనాలు నేలమట్టమవ్వగా.. ఈ ప్రకంపనల ధాటికి 60 మసీదులు తీవ్రంగా ధ్వంసమయ్యాయని చెబుతున్నారు.ఈ మేరకు స్ప్రింగ్ రివల్యూషన్ మయన్మార్ ముస్లిం నెట్ వర్క్ కమిటీ సభ్యుడు టున్ కీ వెల్లడించారు. సరిగ్గా మధ్యాహ్నం ప్రార్థనలు చేస్తుండగా.. ఈ విపత్తు రావడంతో శిథిలాల కిందే సుమారు 700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన టున్ కీ తెలిపారు.ఇక... ఈ భూవిలయం కారణంగా మయన్మార్ వణికిపోయిన సంగతి తెలిసిందే. ఈ విపత్తు వల్ల ఇప్పటికే 1700 పైగా మరణించినట్లు మిలటరీ ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఇదే సమయంలో.. మరో 3400 మంది గాయపడ్డారని.. ఇంకో 300 మందికిపైగా గల్లంతయ్యారని.. వారు శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని అంటున్నారు.ఈ నేపథ్యంలో.. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే.. ఇప్పటికే అంతర్యుద్ధంతో కకావికలమైన మయన్మార్ ను ఈ భూవిలయం మరింత కుదిపేసింది. ప్రకంపనల కారణంగా మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్ళిపోతున్నాయని.. అందువల్ల దుర్గంధం వెలువడుతోందని చెబుతున్నారు.కాగా.. బ్యాంకాక్, మయన్మార్ లను గత శుక్రవారం వరుస భూకంపాలు వణికించిన సంగతి తెలిసిందే. మయన్మార్ లో 12 నిమిషాల వ్యవధిలో రెండు వరుస భూకంపాలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై ఈ భారీ భూకంపాల తీవ్ర 7.7గా నమోదైంది. ఇదే సమయంలో.. పొరుగున ఉన్న థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో 6.4, 7.3 తీవ్రతతో రెండు వరుస భూకంపాలు కలిగించాయి.

# ఔరంగజేబు సమాధిని కూల్చి సముద్రంలో పడేస్తాం

## : రాజాసింగ్

**శంభాజీనగర్ :**బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని కూల్చివేసి సముద్రంలో కలిపేస్తామని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే తెలంగాణలోని హిందువులు మహారాష్ట్రలోని హిందువులకు మద్దతుగా వెళ్తారని ఆయన అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే ఎన్నికల మేనిఫెస్టోలో భారత్‌ను హిందూ దేశంగా మారుస్తామనే ప్రకటన ఉండాలని రాజా సింగ్ విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికలు కాశీ, మథుర, హిందూ రాష్ట్రం అనే అంశాల చుట్టూ తిరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.గత ఏడాది శ్రీరామనవమి శోభాయాత్రకు పోలీసులు అనుమతి నిరాకరించారని, ఎంఐఎం ఆదేశాల మేరకే అనుమతి రద్దు చేశారని ఆయన ఆరోపించారు. ఈసారి అనుమతి కోసం దరఖాస్తు కూడా చేయలేదని ఆయన తెలిపారు. ఇది మన దేశం.. మన హిందూ దేశం.. మన



హిందూ దేశంలో శోభయాత్ర చేసుకోవడానికి మనకు ఎవరి పర్మిషన్ అవసరం లేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. ఖచ్చితంగా ఈసారి శోభయాత్ర నిర్వహించి తీరుతామని సంచలన ప్రకటన చేశారు. పర్మిషన్ లేకుండానే శోభాయాత్ర తీరుద్దామని స్పష్టం చేశారు.మహారాష్ట్రలో ఔరంగజేబు సమాధిని కూల్చడానికి అవసరమైతే తెలంగాణ హిందువులు మహారాష్ట్ర వెళ్లాలని.. అక్కడి ఔరంగజేబు సమాధిని కూల్చి సముద్రంలో పడవేద్దామని రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం పూర్తయిన తర్వాత ఔరంగజేబు, బాబర్ వారసులు కలవరపడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. రాజా సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి .మహారాష్ట్రలోని ఔరంగజేబు సమాధిని కూల్చివేస్తామని కొందరు చేస్తున్న ప్రకటనలతో ఆ ప్రాంతంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

శంభాజీనగర్ జిల్లాలోని ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు సందర్శకుల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు విధుల్లో ఉన్న మహిళా పోలీసు అధికారిణిని దుర్భాషలాడారు. ఈ ఘటనపై కేసు నమోదు కాగా, నాగ్‌పూర్ అల్లర్ల సూత్రధారిగా అనుమానిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కొందరు వ్యక్తులు రెచ్చగొట్టేలా నినాదాలు చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# రంజాన్ కు ప్రతిష్టమైన భద్రత కల్పించాం : హైదరాబాద్ కమిషనర్ సివి ఆనంద్





**రంజాన్ సందర్భంగా ఈద్గా దగ్గర ప్రత్యేక బందోబస్తు.**

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మార్చి 31 :**రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు, ప్రార్ధనల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసామని సివి ఆనంద్ ఐపిఎస్ కమిషనర్ ఆఫ్ పోలీసు, హైదరాబాదు పేర్కొన్నారు. సోమవారం రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా మీరాలం ఈద్గా వద్ద బందోబస్తు ను ఆయన పర్యవేక్షించారు. హైదరాబాదు సిటీ పోలీసు తరపున చిన్నారులకు చాక్లెట్లు పంపిని చేస్తూ ముస్లిం సోదరులు అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరు సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.రంజాన్ మాసంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగించడం ఎంతో ఆనందకరమన్నారు. హైదరాబాద్ కమీషనర్ పరిధిలో అందరి అండదండలతో ముఖ్యంగా పీస్ కమిటీ సభ్యుల సహకారంతో దిగ్విజయంగా ఎలాంటి వ్యర్ధదుకులు లేకుండా రంజాన్ జరుపుకున్నామన్నారు. పండుగ సమయంలో ముస్లిం సోదరులకు షాపింగ్ కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాలు పార్కింగ్, ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఎక్కడికి అక్కడ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మరోవైపు రంజాన్ మాసంలో ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు తాము పర్యవేక్షించ మన్నారు. రంజాన్ మాసంలో విధులు నిర్వహించిన ప్రతి ఒక్క పోలీసును అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమానికి విక్రం సింగ్ మాన్ ఐపిఎస్, అడిషనల్ సిపి లా అండ్ ఆర్డర్, జోయల్ డెవిస్ ఐపిఎస్ జాయింట్ సిపి ట్రాఫిక్, స్నేహా మెహ్రా ఐపిఎస్ డిసిపి సౌత్ జోన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట




**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

**కూకట్ పల్లి, మార్చి 31.:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మూసాపేట లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని కోరుకుంటు స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించా లని కోరుకున్నట్టు తెలిపారు ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామరస్యం వెల్లువిరుస్తు ఉంటాయాన్ని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఎఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ జమీర్ సహాబ్, నరసింహ యాదవ్, సుంకన్న,కలికోట బాలరాజ్,కలికోట మహేష్,శ్రీకాంత్ ముది రాజ్, శేఖర్ గజానంద్, అంజి రెడ్డి, మస్తాన్ రెడ్డి, నజీర్, కొమ్ము బాబు, శ్రీధర్, శేషగిరి, కళ్యాణ్, పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేపు కడ్తాల్ లో హరీష్ రావు పర్యటన

**ఏర్పాట్లు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**కడ్తాల్, మార్చి 31** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం బోయిన్ గుట్ట తండా, ముద్విన్ గ్రామానికి ఈ నెల 2న బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పర్యటించనున్నారు. మండలంలో బోయిన్ గుట్ట తండాలో మహనీయుల విగ్రహా లు, ముద్విన్‌లో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నూతనంగా నిర్మించిన ఇల్లు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఏర్పాట్లను కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పరిశీలించారు.అయన వెంట మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మండల అధ్యక్షుడు పరమేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థికసాయం

**కడ్తాల్, మార్చి 31:** కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. కడ్తాల్ గ్రామానికి చెందిన జిఎస్ ఆర్ యువ సేన నాయకుడు ముత్యాల శంకర్ నాయనమ్మ ముత్యాల పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం విషయం తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ. 4వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మణి, నవీన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి అర్చకుడు యాదగిరికి ఉగాది పురస్కారం

**కడ్తాల్, మార్చి 31 :** రవీంద్ర భారతిలో పంచాంగ శ్రవణ కార్యక్రమం, ఉగాది పురస్కరించుకొని రాష్ట్రముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, మరియు ఇతర రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల సమక్షంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ ఎండోమెంట్స్ శైలజ రామ్ అయ్యార్ మరియు దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మైసగండి దేవాలయ ఉప ప్రధాన అర్చకులు,తెలంగాణా రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ ప్రధాన కార్యదర్శి మాదారం యాదగిరికి ఉగాది పురస్కారాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం మైసిగండి మైసమ్మ ఆలయ అర్చకుడిగా అందించడం సంతోషంగా ఉందని మైసిగండి ఆలయ ఉప అర్చకుడు యాదగిరి వివరించారు.

## ఈదుల్ ఫితర్ నమాజ్ కు ఏర్పాట్లు పూర్తి

**కడ్తాల్, మార్చి 31 :** కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈదుల్ ఫితర్ నమాజ్ కు ఆదివారం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈద్గా ల వద్ద నిర్వహించే నమాజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈద్గాల ను పరిసరాలను శుభ్రం చేశారు. వేసవి కాలం దృష్ట్యా నమాజ్ కు వచ్చే వారి కోసం చలువ పందిళ్ళు, షామియానాలు ఏర్పాటు చేయటం తో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. మండల కేంద్రము లోని ఈద్గా వద్ద ఉదయం 9.00 గంటలకు ఈదుల్ ఫితర్ నమాజ్ ప్రారంభ మవుతుందని ప్రతి ఒక్కరు సకాలం లో హాజరు కావాలని మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు జావిద్, జహంగీర్ అలి, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**కూకట్ పల్లి, మార్చి 31, (పీపుల్స్ న్యూస్ )** ఏప్రిల్ 13వ తేదీన తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య తెలిపారు. సోమవారం కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వాల్ పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు దరువు అంజన్న పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి ఆరోపించారు.. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్స్, హెల్త్ కార్డ్స్, ఇంటి స్థలాలు, జర్నలిస్టుల టవర్స్ వంటి హామీలు తుంగలో తొక్కారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన ఇప్పటివరకు జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, తెలంగాణ కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సలదారులు కిషోర్ చారి, కోశాధికారి నగేష్, జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు మహేష్ చారి, కరుణ కుమార్, హేమంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేట మదీనా మజీద్ లో రంజాన్ వేడుకలు




**ములుగు ప్రతినిధి మార్చి 31(పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వెంకటాపూర్ రామప్ప మండలంలోని మదీనా మజీద్ లక్ష్మీదేవి పేటలో రంజాన్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ అందరితో కలిసి అలా బలైలు తీసుకున్న తెలంగాణ స్టేట్ మైనార్టీ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ సర్వర్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.వెంకటాపూర్ ఎస్సై సతీష్ కుమార్,ఎస్సై2 చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా మసీదులో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. మదీనా మజీద్ మౌలానా (మత గురువు) మొహమ్మద్ అనీష్ రజ్వి, ముస్లిం సోదరులు మహమ్మద్ సాదిక్, సయ్యద్ ఖాసిం, పఠాన్ హుసేన్ ఖాన్, యాకూబ్ పాషా, అన్వర్ పాల్గొన్నారు.

# సింగిరెడ్డి సలేందర్ రెడ్డి భౌతికాయానికి ఘన నివాళులు

**ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు**




**ములుగు ప్రతినిధి మార్చి 30 (పీపుల్స్ న్యూస్):**పూర్వ ఉద్యమ నాయకుడు సింగిరెడ్డి సలేందర్ రెడ్డి వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో అనారోగ్యానికి గురై అకాల మరణం చెందిన సింగరెడ్డి సలేందర్ రెడ్డి అంత్యక్రియలకు హాజరై సలేందర్ రెడ్డి భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించినపూర్వ పిడిఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పూర్వ పిడి ఎస్ యు ములుగు జిల్లా నాయకులు అల్లం ఓదెలు పూర్వ పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి పెండెం రాజేందర్ పూర్వ పి డి ఎస్ యు ములుగు జిల్లా నాయకులు చేన్న కుమార్ సామల జయపాల్ రెడ్డి పూర్వ పిడిఎస్ యు ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సలేందర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం పూర్వ పిడిఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సలేందర్ రెడ్డి కుటుంబం అమరవీరుల కుటుంబం అని వాళ్ల కుటుంబానికి త్యాగాల చరిత్ర ఉన్నదని సలేందర్ రెడ్డి తమ్ముడు రవీందర్ రెడ్డ పిడిఎస్ యు విప్లవ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించినారని రవీందర్ రెడ్డి ఎన్కౌంటర్లో మరణించినారని ముంజల అన్నారు భూమికోసం విముక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఎన్నో ఉద్యమాల నిర్మించిన చరిత్ర సలేందర్ రెడ్డి కుటుంబానికి ఉన్నదని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు

## యువత కోసం పవన్ తపన - ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం - మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**విశాఖపట్టణం,మార్చి31:**యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించడానికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు-కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు.. గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అడర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.

# బౌరంపేట విలేజ్ లో అక్రమ నిర్మాణం

## ప్లాట్ నెంబర్ 58 లో అనుమతులకు మించి నిర్మాణం. పట్టించుకోని టౌన్ ప్లానింగ్




**కుత్బుల్లాపూర్ : మార్చి 31 (పీపుల్స్ న్యూస్)** బౌరంపేట విలేజ్ లోని ప్లాట్ నెంబర్ 58 లో ఓ నిర్మాణదారుడు అక్రమ నిర్మాణం కొనసాగుతుంది. దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ నుండి ఓ వ్యక్తి G+2 కు నిర్మాణ అనుమతులు తీసుకొని ఆపై ఏకంగా G+5 నిర్మాణం చేశారు. ఈ అక్రమ నిర్మాణం చేస్తున్న విషయం మున్సిపాలిటీ అధికారులకు తెలిసినప్పటికీ కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా ప్రభుత్వ నిబంధనలను పక్కకు త్రోసి ఇలా అక్రమంగా నిర్మాణాలు కొనసాగించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వానికి తీరని ఆర్థిక నష్టం వస్తుందని ఈ విషయం గుర్తించి అధికారులు ఇకపై తప్పనిసరిగా అక్రమ నిర్మాణాలపై కొరడా జూలిపించాలని ప్రజలు కోరుతున్నారు.

### నిర్మాణాలు కొనసాగడం మంచిదే.. మరి ప్రభుత్వ ఆదాయం మాటేంటి.!

ఏదైనా ఓ ప్రాంతంలో నిర్మాణాలు కొనసాగించుకోవడం ఆ ప్రాంత అభివృద్ధిని సూచిస్తుంది. కానీ అదే సమయంలో ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులు కూడా ప్రభుత్వ ఆదాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం కూడా ఉంది. పట్టణ ప్రణాళిక విభాగం ఏర్పాటు చేయడానికి కారణమే నగరంలో నిర్మాణాలకు పరిమిషన్లు, ఇతర సేవలను



TS-bPASS

OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To
Sri. BAPU RADHANDI
S/o SRI. MADHUNAIAH RADHANDI
R/O.Flat No : 302, Sai Meadows Srinivasa Nagar colony, Jai bhart nagar, KPHB Hyderabad - 500072.

| | |
|---|---|
| Application No / Permit No | 279246/DUND/0245/2023 |
| DATE | 03-04-2023 |

Sir/Madam,

**Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri** District - Permission for construction of Individual Residential Building consisting of **Stilt for Parking + 2 Upper Floor** situated at **Plot No: PLOT.NO.58/PART (NORTH SIDE PORTION), Street/Road: BOWRAMPET, Locality: BOWRAMPET, Survey No: 448 AND 461, Bowrampet(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist)** in an extent of **125.4 Sq.Mtrs (149.98 Sq.Yds).** Building Permit Order- Issued - Reg

**Ref:**
1. Your Application 279246/DUND/0245/2023, dated: 03-04-2023
2. G.O.Ms.No.168, MA & UD, dt.07-04-2012.
3. G.O.Ms.No.7, MA & UD, dt.05-01-2016.
4. G.O.Ms.No. 62 MA & UD, dt. 21.03.2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | **APPLICANT DETAILS** | |
| 1 | Name | Sri. BAPU RADHANDI |
| B | **PLOT DETAILS** | |
| 1 | Plot No | PLOT.NO.58/PART (NORTH SIDE PORTION) |
| 2 | Survey No | 448 AND 461 |
| 3 | Unapproved Layout | N/A |
| 4 | Street/Road | BOWRAMPET |
| 5 | Village Name | Bowrampet |
| 6 | Town / City | Dundigal |
| 7 | Mandal | Dundigal-Gandimaisamma |
| 8 | District | Medchal - Malkajgiri |
| C | **DETAILS OF PERMISSION SANCTIONED** | |
| 1 | Extent of Plot | 125.4 Sq.Mtrs (149.98 Sq.Yds) |
| 2 | Road affected area | 0 Sq. Meters |
| 3 | Net Plot Area | 125.4 Sq. Meters |
| 4 | Height (Mts) | 6 |
| 5 | Setbacks | |
| | a. Front setback (Mts) | 1.5 |

అందించేందుకు వీలుగా ఉండాలని, ఈ విభాగంలో పనిచేసే అధికారులకు లక్షల్లో జీతాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదాయం కోసం మాత్రం తక్కువ సమయం పని చేస్తూ... వ్యక్తిగత ఆదాయం కోసం ఎక్కువ పని చేస్తున్నట్లు స్పష్టమవుతుంది.

### అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా..!?

అధికారుల పర్యవేక్షణ లోపించడంతోనో.. రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణదారులు శరవేగంగా పనులు కొనసాగించడంతోనో అక్రమ నిర్మాణాలను గుర్తిం చడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలమయ్యారు అన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక బహిరంగంగా అనేకమంది స్థానిక ప్రజలు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినప్పుడు కూడా పట్టించుకోకపోతే... ఇక అధికారులను ఏ విధంగా అర్థం చేసుకోవాలో తమకు అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు చేయాల్సిన పనిని సామాన్య ప్రజలు చేస్తున్నప్పటికీ కూడా వాటిపై చర్యలు తీసుకోకపోగా పెద్ద ఎత్తున అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నట్లు ఆధారాలు లభిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి సీజ్, నిర్మాణాలను కూల్చి వేయాలే తప్ప , వ్యక్తిగత ఆదాయం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వాడుకో రాదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగు ణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముం దుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జివిస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్ధంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్ధం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్ధం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు.


# హుటాహుటిన ముంబైకి తరలింపు.. కొడాలి నానికి ఏమైంది



**అమరావతి:**వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్య పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయనను హుటాహుటిన ముంబైకి తరలించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. హార్ట్ ఆపరేషన్ నిమిత్తమే ఆయనను సడన్ గా ముంబైకి తరలించినట్లు సమాచారం.అవును... గత కొన్ని రోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యలతో ఆయన బాధపడుతున్నట్లు చెబుతున్నారు. ఈ సమయంలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆయనను ముంబైకి తరలించారు.ఈ సందర్భంగా ఎయిరిండియా ప్రత్యేక విమానంలో కొడాలి నానిని ముంబైకి తీసుకెళ్లగా... ఆయనతో పాటు ఆయన సతీమణి, మరికొంతమంది కుటుంబ సభ్యులు కూడా వెళ్లారు. ఇదే సమయంలో వైద్యుల బృందం కూడా కొడాలి నాని వెంట ఉన్నారని తెలుస్తోంది.వాస్తవానికి ఇటీవల కొడాలి నాని టీమ్ ఎక్స్ లో ఓ పోస్ట్ పెట్టారు. ఇందులో భాగంగా... కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారని... ఆయన క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా... ఆయన ఆరోగ్యం గురించి మీడియాలో వస్తున్న వదంతులను నమ్మకండని తెలిపారు.అయితే.. ఇంతలోనే ఆయనను మెరుగైన చికిత్స కోసమని ముంబైకి తరలించారు. ఈ సమయంలో ముంబై నుంచి ఆయన హెల్త్ బులిటెన్ కానీ.. కుటుంబ సభ్యుల నుంచి అప్ డేట్స్ గానీ రావాల్సి ఉంది. ఈ సమయంలో.. ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు.హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రి వైద్యులు.. కొడాలి నాని గుండెకు సంబంధించిన మూడు వాల్స్ క్లోజ్ అయినట్లు నిర్ధారించారనే కథనాలొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో.. స్టంట్ లేదా బైపాస్ సర్జరీ చేయాలని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించినట్లు సమాచారం. ఈ సమయంలో.. ఆపరేషన్ కోసం ముంబై వెళ్లాలని నిర్ణయించారు!దీంతో... హైదరాబాద్ నుంచి ముంబైకి కొడాలి నానిని ప్రత్యేక విమానంలో ముంబై తరలించారు. ఈ సమయంలో.. ముంబైలోని ఏషియన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు నానీని తరలించారని చెబ్బుతున్నారు. అక్కడ నానీకి స్టంట లేదా బైపాస్ సర్జరీ చేసే అవకాశం ఉందని అంటున్నారు. కాగా.. కొడాలి నాని ఆరోగ్యంపై వైసీపీ శ్రేణులు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ కూడా వివరాలు తెలుసుకుంటున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో.. జగన్ ఆదేశాలతోనే నానీని ముంబై తరలించినట్లు చెబుతున్నారు. ఈ ప్రత్యేక చేశారని అంటున్నారు.


# పుతిన్ పై హత్యాయత్నం ఏం చేశారంటే

**రష్యా :**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉపయోగించే ఒక అత్యంత ఖరీదైన లిమోజీన్ కారు మాస్కోలో మంటల్లో కాలిపోవడం సంచలనం సృష్టించింది. ఈ ఘటన అధ్యక్షుడిపై జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నారు. అధ్యక్ష భవనం ఆస్తుల విభాగం నిర్వహించే ఈ కారు విలువ దాదాపు రూ.3 కోట్లకు పైగా ఉంటుంది. కారు దగ్ధమైన సమయంలో అందులో ఎవరు ఉన్నారనే విషయం తెలియరాలేదు.
మాస్కోలోని లుబ్యాంకాలో ఉన్న జాతీయ భద్రత సర్వీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఈ నెల 29న మొదట ఒక పేలుడు సంభవించింది. ఆ తర్వాత అధ్యక్షుడు తరచుగా ఉపయోగించే ఆరస్ లిమోజీన్ కారులో మంటలు చెలరేగాయి. సమీపంలోని బార్లలో ఉన్నవారు మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. వీడియో ఫుటేజ్‌లో ఇంజిన్ భాగం నుండి మంటలు వ్యాపించి కారు మొత్తం కాలిపోతున్నట్లు స్పష్టంగా కనిపించింది. ఈ ప్రమాదం కారణంగా పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. ఈ ఘటనతో రష్యా అధ్యక్షుడి భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల పుతిన్ అనారోగ్యంతో ఉన్నారనే



ఊహాగానాల నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. పుతిన్ త్వరలో మరణిస్తారని, ఆ తర్వాత యుద్ధం ముగుస్తుందని ఆయన ఐరోపా జర్నలిస్టులతో అన్నారు. జెలెన్స్కీ వ్యాఖ్యలు చేసిన కొద్ది రోజులకే ఈ కారు దగ్ధం కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది.పుతిన్ (72) ఈ లిమోజీన్ కారును తరచుగా ఉపయోగిస్తుంటారు. అంతేకాకుండా ఆయన తన సన్నిహితులకు కూడా ఇదే మోడల్‌ను బహుమతిగా ఇస్తుంటారు. ఇటీవల ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌కు కూడా పుతిన్ ఈ కారును బహుమతిగా ఇచ్చారు.పుతిన్ తన భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయనకు గౌరవ వందనం చేసే గార్డులను కూడా జాతీయ భద్రత సర్వీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అంతేకాకుండా ఆయన తన సొంత సిబ్బందిని కూడా పూర్తిగా విశ్వసించడం లేదని సమాచారం. ఆయన బయటకు వచ్చినప్పుడు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించడం తప్పనిసరి. చెత్త కుండీలు, ఆయన మాట్లాడే ప్రదేశాల సమీపంలోని మురుగునీటి పైపులను కూడా భద్రతా సిబ్బంది నిరంతరం తనిఖీ చేస్తుంటారు. కనిపించే.. కనిపించని భద్రతా సిబ్బంది ఆయనను నిరంతరం కాపాడుతూ ఉంటారు.ఇలాంటి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య అధ్యక్షుడి కారు దగ్ధం కావడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇది నిజంగా హత్యాయత్నమా లేక కేవలం ప్రమాదమా అనేది తేలాల్సి ఉంది. ఈ ఘటన రష్యాలోనూ, చర్చనీయాంశంగా మారింది.

# పిల్లల చేతులు కట్టేసి అట్ల పెనం మీద కూర్చోబెట్టి హింస



**గుంటూరు :**వారిద్దరు కవలలు. చిన్నపిల్లలు. మరీ అల్లరి చేస్తే మంద లిస్తామే తప్పించి.. దారుణ శిక్షలు వేసే ఆలోచన చేయలేం. కానీ.. ఈ సవతితల్లి మాత్రం అమ్మతనానికే కళంకం తెచ్చింది. ఆమె పెట్టిన చిత్రహింసకు ఒక పిల్లాడు చనిపోతే.. మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విన్న ంతనే షాక్ కు గురయ్యే ఈ ఉదంతం ఏపీలోని ఉమ్మడి గుంటూరు జిల్లాలో చోటు చేసుకుంది.పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడు గ్రామానికి చెందిన సాగర్ తాపీ పని చేస్తుంటాడు. పదేళ్ల క్రితం క్రిష్ణా జిల్లాకు చెందిన అనూషతో పెళ్లైంది. మొదటి కాన్పులో ఇద్దరుకవలలు (కార్తీక్, ఆకాశ్) పుట్టారు. ప్రస్తుతం వారికి ఆరేళ్ల వయసు. రెండోసారి గర్భం దాల్చి పాపకు జన్మనిచ్చి చనిపోయింది. దీంతో ఆ పాపను దత్తత ఇచ్చేశారు. ఇద్దరు మగ పిల్లల్ని సాగర్ తన దగ్గరే ఉంచేసుకున్నాడు. రెండేళ్ల క్రితం గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన లక్ష్మితో రెండో పెళ్లైంది.అందరూకలిసి ఫిరంగిపురంలోనే ఉంటున్నారు. ఇదిలా ఉండగా.. ఎనిమిదినెలల క్రితం ఒక పాపకు జన్మనిచ్చింది లక్ష్మి. అప్పటివరకు కవల పిల్లల్నిబాగానే చూసుకుంటున్న ఆమె.. ఆ తర్వాత నుంచి చిత్రహింసలు పెట్టటం మొదలు పెట్టింది. చీటికిమాటికి కొడుతూ నరకం చూపించేది. భర్త కూడా వీటికి అడ్డు చెప్పకపోవటంతో ఆమె మరింత రెచ్చిపోయింది. ఈ నెల 29న అకారణంగా చిన్నారుల్ని చితకబాదేసిన ఆమె తీరుతో పిల్లలు ఇద్దరు పెద్ద ఎత్తున అరుపులు.. ఏడుపులతో ఇరుగుపొరుగు వారు పిల్లల మేనత్తకు సమాచారం ఇచ్చారు,దీంతో ఆమె అదే రోజు ఫిరంగిపురానికి వచ్చింది. అప్పటికే కార్తీక్ తీవ్ర గాయాలతో అపస్మారకస్థితిలో ఉన్నాడు. మరో పిల్లాడు ఆకాశ్ బాగా వేడెక్కిన అట్ల పెనం మీద చేతులు కట్టేసి కూర్చోబెట్టిన కారణంగా కాలిన గాయాలతో విలవిల్లాడుతున్నాడు. దీంతో.. ఆమె భార్యభర్తలు ఇద్దరిని నిలదీయగా.. వారిద్దరు పిల్లల్ని తీసుకొని కొండవీడుకు వెళ్లిపోయారు. ఈ సమాచారాన్ని పోలీసులకు అందించిన మేనత్త విజయ.. వారిపై ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు కొండవీడుకు చేరుకునేసరికి కార్తీక్ చనిపోయి ఉన్నాడు.కాలిన గాయాలతో తీవ్రంగా అవస్థలు పడుతున్న ఆకాశ్ ను చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్ కు తరలించారు. కవల పిల్లలు ఇద్దరు తన వారసత్వానికి అడ్డు వస్తున్నారన్న కారణంగా కక్ష పెట్టుకొని చిత్రహింసలకు గురి చేసినట్లు భావిస్తున్నారు. పిల్లల్ని ఎంతలా చిత్ర హింసలు పెట్టిన వైనం వారికి ఉన్న గాయాల్ని చూస్తే అర్థమయ్యే పరిస్థితి. కేసు నమోదు చేసిన పోలీసులు.. తీసుకొని విచారిస్తున్నారు.

# మోడీ సర్ ఉదారత.. కూలీలకు 7 రూపాయల వేతనం పెంపు

**హైదరాబాద్ :**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. రోజు వారీ పనులు చేసుకునే ఉపాధి హామీ కూలీలపై కరుణ వర్షం కురిపిం చారు. వారి జీవితాలు బాగుండాలని.. వారి ఆదాయాలు పెరగాలని.. ఆకాశాన్ని తాకుతున్న ధరల నుంచి వారు భారీ ఊరట పొందాలని అభిలషిస్తూ.. రోజు వారీ వేతనాన్ని ఎత్తున పెంచారు. ఈ క్రమంలో రోజు వారీ వేతనంలో అక్షరాలా ఏడు రూపాయలను పెంచుతూ.. తాజాగా మోడీ సర్కారు సంచలన కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచి (మంగళవారం) అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకూ ఆదేశాలు జారీ చేసింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులకు హాజరయ్యే కూలీలకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీస వేతనం రూ.307గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024-25 సంవత్సరం కంటే రూ.7 అదనంగా పెంచింది. రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి పెంచిన కొత్త వేతనం అమల్లోకి వస్తుందని కేంద్ర



గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఉపాధి పథకంలో కూలీలకు కేంద్రం ఏటా కనీస వేతనం రాష్ట్రాల వారీగా ప్రకటిస్తుంది. ఈ మొత్తాన్ని చేరుకునే కూలీల సంఖ్య వేళ్లపై లెక్కించే పరిస్థితి. 2024-25లో కనీస వేతనం 300గా ప్రకటించారు. ఇప్పుడు పెరిగిన భారీ వేతనంతో వారు ఇక నుంచి 307 రూపాయలను అందుకుంటా రు.నోరు కట్టుకున్న విపక్షాలురెక్కాడితే కానీ.. డొక్కాడని కూలీలకు కేంద్రం నోట్లో మన్నుకొడుతున్నా.. విపక్షాలు మౌనంగా ఉండిపోయా యన్న విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం కప్పు టీ కొనుక్కొని తాగాలంటే రూ.15 రూపాయలు నగరాల్లో రూ.8 గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో రోజు వారీ పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకునే కూలీలకు రూ.7 పెంచడం ఏంటని అడిగిన ఒక్క పార్టీ కూడా లేకపోవడం.. ఒక్క నేతా నోరు పెగల్చక పోవడం గమనార్హం.ఎంపీలకు 24 శాతం!ఇటీవలే ప్రధాని మోడీ.. పార్లమెంటు సభ్యులకు, మాజీ సభ్యులకు కూడా వేతనాలు, పింఛన్లను ఏకంగా 24 శాతం పెంచుకున్నారు. అదికూడా.. గత ఏడాది జనవరి నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. కానీ, కూలీల విషయానికి వస్తే.. మాత్రం.. 7 రూపాయలు గమనార్హం.

## ఇదేం పిచ్చి.. ప్రపంచ శాంతి కోసం జీవ సమాధికి యత్నించిన వ్యక్తి..



**ప్రకాశం జిల్లా :**పిచ్చి పలు రకాలు అంటూ సాధారణంగా పెద్దవాళ్లు చెబుతూ ఉంటారు. ఆ మధ్య టిక్ టాక్ హవా నడుస్తున్న రోజుల్లో వైరల్ అవ్వడం కోసం ఏదో ఒకటి చేసి పపాలార్ అయిన వాళ్లు ఉన్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలో క్రేజ్ కోసం ఈ రకంగా పిచ్చి పనులు చేసే వాళ్లని చాలా మందిని చూస్తూనే ఉంటున్నాం. అయితే ఇప్పుడు ఏకంగా ఓ వ్యక్తి చేసిన పని భక్తి అనాలో.. పిచ్చి అనాలో ఎవరి విజ్ఞతకి వారికే వదిలేయాలి.ఇప్పుడు ఈ తరహా ఘటనే ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం విఠలాపురంలో చోటు చేసుకుంది. ఓ వ్యక్తి జీవ సమాధి అయ్యేందుకు ప్రయత్నించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన కైపు కోటిరెడ్డికి గత కొన్ని సంవత్సరాలుగా భూదేవి అమ్మవారు ఒంట్లోకి వస్తుందని అంటున్నారు. ఆ నమ్మకంతోనే అమ్మవారిపై భక్తితో 30 అడుగుల లోతులో 30 లక్షల రూపాయలతో ఓ గుడిని కూడా నిర్మించాడట.అంతే కాకుండా భూదేవి అమ్మవారి విగ్రహానికి నిత్యం పూజలు కూడా చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఉగాది రోజు నాడు అయిదు అడుగుల మేర గుంట తీసుకుని, ఒంటిపై బట్టలు లేకుండా గుంటలోనికి ప్రవేశించాడు. అనంతరం ఆ గుంటపైన ఇనుప రేకు పెట్టి మట్టితో పూడ్చివేయమని చెప్పగా గ్రామస్తులు ఆ గుంటను పూడ్చారు.ఈ విషయం గ్రామస్తులు అందరికీ తెలియడంతో అతడిని చూసేందుకు గ్రామస్తులు అక్కడికి భారీగా చేరుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని అతని దీక్షను భగ్నం చేశారు. జీవ సమాధి నుంచి కోటిరెడ్డిని బయటకు తీసి గుంటను పూడ్చేశారు. సుమారు 5 గంటల పాటు అతను ఆ గుంట లోనే ఉన్నట్లు చెబుతున్నారు.ప్రపంచం లోనే భూదేవి అమ్మవారి ఆలయం ఎక్కడా లేదని.. మొట్టమొదటి సారిగా ఏపీలో తానే ఆలయాన్ని నిర్మించానని కోటిరెడ్డి చెబుతున్నాడు. తన పేరే భూదేవి పుత్రుడని.. ప్రపంచ శాంతి కోసమే ఈ దీక్ష చేపట్టానని అంటున్నాడు. ఈ తరహా ఘటనలకు పాల్పడవద్దంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బిగ్ అప్డేట్ ప్రభుత్వం తాజా నిర్ణయం

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం ఇంటర్ విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. కీలక నిర్ణయాలు అమలుకు సిద్ధం అయింది. రేపు సమూల ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. రేపటి (ఏప్రిల్ 1) నుంచే 2025-26 విద్యా సంవత్సరాన్ని ప్రారంభిస్తున్నారు. అదే విధంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఏప్రి ల్ 7 నుంచి అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23వ తేదీ వరకు తరగతులు నిర్వహించా లని నిర్ణయించారు. టైమ్ టేబుల్ లో మార్పులు చేసారు. సబ్జెక్టుల్లోనూ కొత్త విధానం అమలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రేపటి నుంచే క్లాసులుఏపీలో ఇంటర్ విద్యలో కొత్త విధానాలు అమల్లోకి రానున్నాయి. ఇంటర్ సంస్కరణలు రేపు ( ఏప్రిల్ 1) నుంచే అమలయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్‌లో చేరే విద్యార్థులకు ఏప్రిల్ 7 నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తారు. ఈ నెల 23 వరకు తరగతులు నిర్వ హించనున్నారు.
వేసవి సెలవుల తరువాత జూన్ 1న విద్యా సంవత్సరం పునః ప్రారంభం అవు తుంది. కాగా, ప్రైవేటు కాలేజీల తరహాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కూడా అడ్మిషన్లకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నాయి. జూనియర్ కాలేజీల పనివేళలను కూడా ఇంటర్ బోర్డు మార్చింది. ప్రస్తుతం రోజుకు ఏడు పీరియడ్లు ఉండగా, ఇకపై ఎనిమిది పీరియడ్లు ఉండేలా టైమ్ టేబుల్ విడుదల చేసింది.కొత్త టైమ్ టేబుల్ ప్రకారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాలేజీలు పని స్తాయి. సబ్జెక్టులు, కోర్సుల్లో ఇంటర్ బోర్డు కీలక మార్పులు ప్రవేశపెట్టింది. ఎంపీసీ విద్యార్థులకు గణితం ఏ, బీలుగా ఉండగా.. దాన్ని ఒక్కటిగా చేసింది. బైపీసీలో బోటనీ, జువాలజీని బయాలజీగా మార్చింది. సైన్స్ విద్యార్థులకు ఆరు సబ్జెక్టుల స్థానంలో ఐదు సబ్జెక్టులు ప్రవేశపెట్టింది. వారికి ఇంగ్లిష్ తప్పనిసరి సబ్జెక్టుగా నిర్ణయించింది. ఇక, మూడు సంబంధిత గ్రూపు కోర్ సబ్జెక్టులుగా ఉండగా, మరొకటి ఎలక్టివ్ సబ్జెక్టుగా తీసుకోవచ్చు. అదనపు సబ్జెక్టు కాకుండా మిగిలిన ఐదు సబ్జెక్టులు కచ్చితంగా పాస్ కావాలి. ఎంపీసీ విద్యార్థులు బయాలజీని, బైపీసీ విద్యార్థులు గణితాన్ని అదనపు సబ్జెక్టుగా తీసుకుంటే ఎంబైపీసీ అవుతుంది.సీబీఎస్ఈ తరహాలోఅదనపు సబ్జెక్టు మార్కులను సర్టిఫికెట్ లాంగ్ మెమోలో చూపించరు. ఇందు కోసం అదనపు మె ఇస్తారు.

Andhra Pradesh

Board of Intermediate Education

దాని ఆధారంగా ఇంజనీరింగ్ లేదా వైద్యవిద్య వైపు వెళ్ళొచ్చు. సీబీఎస్ఈ తరహాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఒక మార్కు ప్రశ్నలను ప్రవేశ పెడుతున్నారు. మొత్తం మార్కుల్లో 10 శాతానికి ఒక మార్కు రూపంలో ఉంటాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఫిబ్రవరి లోనే పబ్లిక్ పరీక్షలు ముగించేలా నిర్ణయించారు. ఇక, కాలేజీ పని దినాల్లోనూ మార్పులు చేసారు. కాలేజీ ల వర్కింగ్ డేస్ ను 222 నుంచి 235కు పెంచింది. 2025-26 నుంచి ఫస్టియర్ విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తారు. దీంతో, పదో తరగతి పరీక్షలు రాసి.. ఇంటర్ లో చేరే విద్యార్థ లు కొత్త మార్పులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

## వేసవి సెలవుల్లో వారి సిఫారసు లేఖలు రద్దు, దర్శనంలో మార్పులు

**తిరుమల:**టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వేసవిలో పెరిగే భక్తుల రద్దీకి అనుగుణంగా కొన్ని నిర్ణయాల అమలుకు సిద్ధమైంది. బ్రేక్ దర్శనాల విషయంలో మార్పులు చేయనుంది. ఇక, భక్తులకు ఏఐ సాంకేతికతతో దర్శనం .. వసతి అమలుకు వీలుగా గుగూల్ తో ఒప్పందానికి కస రత్తు జరుగుతోంది. ఇక, ఈ వేసవి రద్దీ వేళ బ్రేక్ దర్శనాల్లో ఐఏఎస్, ఐపీఎస్ ల సిఫారసు లేఖలను రద్దు చేయాలని భావిస్తోంది. బ్రేక్ దర్శనాల వేళల మార్పు పైలెట్ ప్రాజెక్టు కింద అమలు దిశగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.కీలక నిర్ణయాలుటీటీడీ కొత్త నిర్ణయాల అమలుకు కసరత్తు చేస్తోంది. తిరుమలలో బ్రేక్ దర్శనాల కోసం ఒత్తిడి పెరుగుతోంది. తాజాగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను ఆమోదిస్తుండటంతో బ్రేక్ దర్శనాలకు ఎక్కువ సమయం పడుతోంది. దీంతో, సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురవుతా యని గుర్తించారు.




దీంతో, బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పులు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా వచ్చే వారం నుంచి శని, ఆది వారాల్లో రద్దీ ఎక్కువగా ఉండే రోజులు కావటంతో గతంలో నిర్వహించిన విధంగా ఉదయం ఆరు గంటల నుంచి బ్రేక్ దర్శనాలు ప్రారంభించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు.బ్రేక్ కోసం సిఫార్సులుకొద్ది రోజుల క్రితం జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో వచ్చిన ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం అమలుకు సిద్ధం అయ్యారు. ప్రస్తుతం తిరుమలలో ఏపీ నుంచి ఏపీ ప్రజాప్రతినిధుల ద్వారానే 1,800 నుంచి 2 వేల వరకు బ్రేక్ దర్శనాలకు టికెట్లు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఐఏఎస్, టీటీడీ ఉద్యోగులు, కేంద్ర మంత్రులు, సీఎంవోలు.. ఇలా మరో వెయ్యి నుంచి 1,500, టీటీడీ బోర్డు చైర్మన్, సభ్యులకు 580, స్వయంగా వచ్చే వీఐపీలు, టీటీడీ అధికారులు, దాతలకు కలిపి మరో 600 టికెట్లు, శ్రీవాణిట్రస్టుకు విరాళాలిచ్చే భక్తులకు 1,500 బ్రేక్ టికెట్లు ఇస్తున్నారు. ఇలా వీఐపీ బ్రేక్ దర్శనాలు రోజుకు దాదాపు 7 వేల నుంచి 7,500 వరకు వెళ్లిపోతున్నాయి. ప్రస్తుతం వీరందరికీ దర్శనం చేయించడానికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సమయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.బ్రేక్ దర్శనాల్లో మార్పుదీంతో, బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు చేయాలని టీటీడీ నిర్ణయించింది. అదే సమయంలో వేసవి రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో.. కొందరి సిఫారసు లేఖలను రద్దీ కాలం పూర్తయ్యే వరకూ రద్దు చేయాలని భావిస్తోంది. దీంతో.. ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, స్థానిక అధికారు లు, ప్రభుత్వ సంస్థలకు ఇచ్చే సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయనున్నారని తెలుస్తోంది. కేవలం స్వయంగా వచ్చే అధికారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారని సమాచారం. ఈ అంశం పైన టీటీడీ ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినట్లు చెబుతున్నారు.

## వేగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు



**అమ్రాబాద్ :** ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఆరుగురు ఆచూకీ కోసం నిరంతరం సహాయక చర్యలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సోమవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.సమన్వయంలో సహాయక చర్యలుసమీక్ష సమావేశంలో శివశంకర్ లోతేటి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తుందని ,ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా,సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24 గంటల పాటు శ్రమిస్తున్నరని వివరించారు. సహాయక బృందాలు, నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.సొరంగంలో మట్టిని తొలగిస్తున్న రెస్క్యూ టీమ్ప్రస్తుతం టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ ను 13630 మీటర్ల నుండి 13730 వరకు(వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు శివశంకర్ తెలిపారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్య లో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊట నీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపించేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు.సహాయక సిబ్బంది పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయమని, వారి యొక్క స్ఫూర్తిని ప్రశంసించారు. మట్టి తవ్వకాలు కనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుందని, సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వంలోనే ముస్లింలకు సంక్షేమ ఫలాలు.. మంత్రి కొండా సురేఖ



**కరీమాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లింలకు, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడం జరిగిందని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణితో కలిసి పాల్గొన్నారు. ఎల్బీనగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. వచ్చే రంజాన్ నాటికి ఈద్గాలు కబరస్థాన్ దర్గాలు కార్పొరేషన్ ఆధ్వర్యంలో మౌలిక వసతులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మంత్రి కొండ సురేఖ మురలీధర్ తెలిపారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,కార్పొరేటర్, సోమిశెట్టి ప్రవీణ్, ఈద్గా అధ్యక్షుడు ఎంఎ జబ్బార్, ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఎండి ముగ్ధం, ఎండి హసన్ అలీ బేగ్, ఎండి అంజాద్ దస్తగిరి, సర్వర్, షబ్బీర్, సాహిం, సిద్ధిక్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొనగా ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు, ఏర్పాటు చేయగా మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్లు సురేష్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక నల్లగొండ.. మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ :** నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ ప్రార్థనలు జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువలేనివన్నారు. హిందూ, ముస్లింలు అందరూ కలిసి నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి 25 ఏళ్లుగా కృషినల్గొండ పట్టణంలోని దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి తాను గత 25సంవత్సరాల నుండి కృషి చేస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఇక్కడి ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఇటీవల నల్గొండలో నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 40, 50వేల మంది పాల్గొన్నా ఎలాంటి సమస్య లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గాకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు, ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని, పెద్దవారు, ముసలివారు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు 100 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని తెలిపారు.టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని, బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, రూ.500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా పెరుగుతున్న హెచ్ ఎస్ డీడీ కేసులు



**హైదరాబాద్:**తెలుగు జంటల్లో అంతకంతకూ పెరుగుతున్న ఒక సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఇద్దరికి ఉద్యోగం.. డబ్బులకు ఇబ్బంది లేనప్పటికీ వారిలో ఒక లోటు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. అదే సంసార సౌఖ్యం. అంతకంతకూ పెరుగుతున్న యాంత్రికత శృంగారం మీద ఆసక్తిని తగ్గించేస్తున్నాయి. వినేందుకు సిత్రంగా అనిపించినా ఇది నిజం. కెరీర్ పరుగు పందెంతో వెనుకా ముందు చూసుకోకుండా పరుగులు తీస్తున్న యువ జంటలు.. తమ మధ్య బంధాన్ని మరింత గాఢంగా పెనవేసుకునే శృంగారం విషయంలో మాత్రం అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు.తనివితీరా సంసార సుఖాన్ని అనుభవించకుండానే పిల్లలు పుట్టటం లేదంటూ సంతాన సాఫల్య కేంద్రాల చుట్టూ తిరుగుతున్న జంటలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. లేచామా.. తిన్నామా.. పడుకున్నామా.. పని చేసుకున్నామా.. ఇంటికి వచ్చామా.. మధ్యలో ఏ మాత్రం గ్యాప్ దొరికినా సోషల్ మీడియా ప్రపంచంలో విహరించటమే తప్పించి.. భాగస్వామితో కులాశా కబుర్లు.. చతుర్లు.. సరదా చేష్టలకు తావివ్వకుండా ఎవరి స్పేస్ లో వారు ఉండేస్తున్న పరిస్థితి.సంసారం చక్కగా చేయకుండా పిల్లలు పుట్టాలనుకునే జంటలు ఎక్కువ అవుతున్నాయి. ఇటీవల కాలంలో ఈ సంఖ్య ఎక్కువైనట్లుగా చెబుతున్నారు. ఈ సమస్యను హెచ్ ఎస్ డీడీగా పేర్కొంటారు. మరింత వివరంగా చెప్పాలంటే.. "హైపో యాక్టివ్ సెక్సువల్ డిజైర్ డిజార్డర్ గా దీన్నిచెప్పాలి. ఈ సమస్యను సింపుల్ గా.. సూటిగా చెప్పాలంటే లైంగిక ఆసక్తి తగ్గటం.. వాంఛలు లేకపోవటమే. గతంలోనూ ఈ సమస్య ఉన్నప్పటికి ఇటీవల కాలంలో ఈ కేసులు మరింత పెరిగాయి.ఇటీవల కాలంలో విడాకులు ఎక్కువగా తీసుకుంటున్న వారిలో ఇదో కారణంగా చెబుతున్నారు.గతంతో పోలిస్తే మనిషి జీవనవిధానం పూర్తిగా మారింది. కెరీర్ టార్గెట్లు.. అనారోగ్యకర అలవాట్లు జీవితంలో భాగమవుతున్నాయి. ఉద్యోగాల్లో ఒత్తిడితో ఆందోళన.. ఆత్మన్యూనత లాంటి అంశాలు లైంగిక వాంఛలు తగ్గేందుకు కారణమవుతున్నాయి.నగరాల్లో ఉన్న చాలా జంటలు తాము శృంగారంలో పాల్గొనటానికి టైం దొరక్కట్లేదని చెబుతారు. అదే.. వారి సెల్ ఫోన్ స్క్రీన్ టైం చూస్తే.. వారెంతలా దానికి బానిస అయ్యారో అర్థమవుతుంది. ఆఫీసుల్లో గడిపే సమయంతో పోలిస్తే.. బెడ్రూంలో కలిసే సమయం చాలా తగ్గిపోయింది. ఇంటికి ఆలస్యంగా రావటం.. కాసేపు మాట్లాడుకోవటం.. ఎవరి సెల్ ఫోన్లలో వారు మునిగిపోవటం లాంటివి ఎక్కువ అవుతున్నాయి.ఇటీవల కాలంలో కొత్తగా పెళ్లైన జంటలు సైతం నెలకు ఒకట్రెండుసార్లు మాత్రమే శృంగారంలో పాల్గొంటున్నట్లుగా చెబుతున్న వైనాన్ని వైద్యులు చెబుతున్నారు. మరికొందరు పిల్లలు కావాలనుకునే వారు షెడ్యూల్ వేసుకొని మరీ శృంగారం చేయటం ఎక్కువైనట్లుగా చెబుతున్నారు. భార్యతో రొమాన్సును సైతం ఒక ప్రాజెక్టు మాదిరి.. పని మాదిరి చూడటమే అసలు సమస్యగా చెప్పాలి. దీనంతటికి కారణం ఏమిటన్న ప్రశ్న వేస్తే.. పొగాకు.. అతిగా మద్యం తాగటం.. ఒబెసిటి.. ఒత్తిడి.. రాత్రిళ్లు సైతం పని చేయటం..లాంటివి చెబుతున్నారు.ఇవన్నీ సంసార జీవితం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అనారోగ్య జీవన విధానం కారణంగా వీర్యకణాలు తగ్గటమే కాదు.. లైంగిక పటుత్వం మీదా ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఇటీవల కొన్ని అధ్యయనాల ప్రకారం కనీసం 15 శాతం మంది మగవారిలో జీవితంలో ఏదో ఒక దశలో లైంగిక వాంఛలు తగ్గిపోవటం జరుగుతుందంటున్నారు. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. శృంగార వాంఛలకు.. గుండెజబ్బులకు లింకు ఉందంటున్నారు. అదెలానంటే.. గుండె సంబంధ జబ్బులు రావటానికి ఏడాది ముందే అంగస్తంభన సమస్యలు మొదలవుతాయని చెబుతున్నారు.గుండెలకు వెళ్లే రక్తనాళాలతో పోలిస్తే.. అంగానికి వెళ్లే రక్తనాళాల పరిమాణం చాలా తక్కువగా ఉంటుందని.. అందువల్ల అవి ముందుగా ప్రభావితం అవుతాయని చెబుతున్నారు. అయితే.. చాలామందికి ఈ అంశాల మీద అవగాహన లేకపోవటం కనిపిస్తుందని చెబుతున్నారు. జీవనశైలిలో కాస్తంత మార్పులు చేసుకుంటే శృంగార జీవితంలో మార్పు వస్తాయని చెబుతున్నారు. ఒత్తిడిని వదిలేయటం ద్వారా చక్కటి శృంగార జీవితం ఖాయమ ంటున్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు యోగా.. వ్యాయామంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే సరిపోతుందని చెబుతున్నారు. అదే సమయంలో ఏదైనా సమస్య వస్తే గూగుల్ చేసే కన్నా.. చాలా మంచిదన్న మాట చెబుతున్నారు.

# హెచ్సీయూ భూముల రగడ..
## పండుగపూట తీవ్ర ఉద్రిక్తత, విద్యార్థులు అరెస్ట్

**హైదరాబాద్:**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఆదివారం నాడు ఉగాది పండుగ రోజున వందల సంఖ్యలో పోలీసులు క్యాంపస్ లోకి ప్రవేశించి జెసిబి లతో భూములను చదును చేయడం ప్రారంభించిన క్రమంలో ఈ విషయం తెలిసిన విద్యార్థులు ఒక్కసారిగా జెసిబిలకు అడ్డు వచ్చి క్యాంపస్ భూములను ప్రైవేటుపరం చేయడానికి వీలు లేదంటూ నిరసన కొనసాగించారు.హెచ్సీయూ భూములను ప్రైవేట్ పరం చేసే ప్లాన్హెచ్ సియూ లో పోలీసుల చర్యతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోగా వందల సంఖ్యలో విద్యార్థుల అరెస్టులు కొనసాగాయి.ఆదివారం సెలవు కావడం ఉగాది పర్వదినం కావడంతో యూనివర్సిటీలోని భూములను చదును చేసి ప్రైవేట్ కి విక్రయించాలని ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలో భాగంగా పోలీసులను రంగంలోకి దింపి జెసిబి లతో చదును ప్రక్రియ ప్రారంభించింది తెలంగాణ ప్రభుత్వం. యూని వర్సిటీలోని అన్ని అంతర్గత రోడ్లపై బారికేడ్లు ఏర్పాటు చేసి యూని వర్సిటీని తమ అధీనంలోకి తీసుకొని పోలీసులు రంగంలోకి



దిగారు. ఇక ఈస్ట్ క్యాంపస్ వైపు ఎవరూ వెళ్లకుండా కట్టడి చేసి భూములను జెసిబి లతో చదును చేయడం మొదలుపెట్టిన క్రమంలో ఒక్కసారిగా విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇక పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగగా విద్యార్థుల నినాదాలతో క్యాంపస్ మారుమోగిపో యింది.కొనసాగిన పోలీసుల అరెస్ట్ లువిద్యార్థుల ఆందోళనను కట్టడి చేయడం కోసం పోలీసులు కనిపించిన వారిని కనిపించినట్టు ఈడ్చుకెళ్ళి అరెస్టు చేశారు. మాదాపూర్, కొల్లూరు, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు వారిని తరలించారు. మొత్తం 52మంది విద్యార్థులను అరెస్ట్ చేసినట్టు పోలీసులు వెల్లడించారు. అయితే ఆదివారంరోజు ఉగాది పండుగనాడు పక్కా ప్లాన్ తో హెచ్ సి యు పరిధిలో ఉన్న 400 ఎకరాల భూమిని విక్రయించడం కోసం ప్రభుత్వం భూమిని చదును చేసే పని మొదలు పట్టింది.పక్కా ప్లాన్ తో భూముల చదును యత్నంపండుగ రోజు అందునా ఆదివారం ఎవరూ ఉండరు అన్న ధీమాతో యూనివర్సిటీ ప్రధాన గేటుకు తాళం వేసి లోపల భూములను చదును చేసే ప్రయత్నం చేసింది. క్యాంపస్ లో ఉన్న వాళ్ళు బయటకు రాకుండా బయట ఉన్న వాళ్ళు క్యాంపస్లోకి రాకుండా జాగ్రత్త పడింది. ఇక క్యాంపస్ లో ఉన్న వాళ్ళు ఆందోళన చేస్తున్న క్రమంలో ఆందోళనకు పాల్పడే వారిని ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి గుట్టు చప్పుడు కాకుండా పోలీస్ స్టేషన్లకు తరలించింది.విద్యార్థుల ఆందోళనఇక ఈ ప్రభుత్వ వ్యవహార శైలి పైన విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూనివర్సిటీ భూములను ప్రైవేటుపరం చేస్తామంటే ఊరుకోమని వాళ్ళు తెగేసి చెబుతున్నారు.

# బలభద్రపురంలో కేన్సర్ కలకలం..
## ఏడాదిలోనే 200 మంది..అసలేం జరుగుతోంది

**గోదావరి జిల్లా:**తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కేన్సర్ కలకలం సృష్టిస్తోంది. ఏడాది కాలంలోనే ఏకంగా 200 మందికి పైగా ఈ మహమ్మారి కోరల్లో చిక్కుకోగా.. 30 ప్రాణాలు విడిచారు. పచ్చని పొలాలతో ఏడాదిలో మూడు పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న గ్రామస్తులు అనూహ్యంగా కేన్సర్ బారిన పడడం ఏంటని ఆందోళన వ్యక్తం అవుతోంది. సుమారు 16,000 మంది ప్రజలు నివసించే ఈ గ్రామంలో కేన్సర్ విజృంభించడానికి కారణాలు ఏంటని సర్వత్రా చర్చ జరుగుతోంది.




ఎమ్మెల్యే విజ్ఞప్తితో వెలుగులోకి..బీజేపీ నేత, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి.. గత శుక్రవారం శాసనసభలో ఈ అంశం ప్రస్తావించడంతో వెలుగులోకి వచ్చింది. బలభద్రపురంలో కేన్సర్ వ్యాధి విజృంభిస్తుందని.. పరీక్షలు నిర్వహించి, బాధితులకు చికిత్స అందజేయాలని కోరారు. పదుల సంఖ్యలో ప్రజలు చనిపోతుంటే వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం తక్కువ లెక్కలు చూపుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ వేదికగా ఈ విషయాన్ని ప్రస్తావించడంతో తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు తెరలేపింది.

ఈ క్రమంలోనే బలభద్రపురంపై ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకై 31 వైద్య బృందాలను నియమించారు మంత్రి సత్యకుమార్. వారికి ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, కాకినాడ వైద్య కళాశాల, జీఎస్ఎల్ వైద్య కళాశాల నిపుణులు తగిన సహాయం అందిస్తారని స్పష్టం చేశారు. ప్రసుతం క్యాన్సర్ ఆందోళనకర స్థాయిలో లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. పింక్ రిబ్బన్ కార్యక్రమం ద్వారా క్యాన్సర్ పై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.వైద్య పరీక్షలు..ప్రభుత్వం ఆదేశాలతో వైద్య బృందాలు గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. 93 మంది సిబ్బంది 31 బృందాలుగా విడిపోయి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరించారు. కేన్సర్ అనుమానితులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో 38 మందికి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 29 మందికి సాధారణ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు నిర్ధారణ అయింది. 9 మందికి ఇతర ఆరోగ్య సమస్యలున్నట్లు గుర్తించారు. వీరిలో ఎముకల సమస్యలతో ఇద్దరు.. గైనిక సమస్యలతో ఇద్దరు.. లివర్, కిడ్నీ సమస్యలు, తీవ్రమైన రక్తహీనతలతో ఒక్కొక్కరు బాధపడుతున్నట్లు తేలింది.

ఈ మేరకు బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు లేవని వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. అక్కడి జనాలకు సాధారణ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తేల్చింది. రోగులకు సంబంధిత వైద్యులు మందులు పంపిణీ చేస్తున్నట్టు వివరించింది. మూడు నెలల తర్వాత మరోసారి పరీక్షలు నిర్వహించాలని వైద్యులు సూచించారు. అయితే రొమ్ము క్యాన్సర్ అనుమానిత లక్షణాలతో ఉన్న మహిళకు సంబంధించిన వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులైన ఏడుగురి నుంచి సేకరించిన నమూనాలపై రిపోర్టుల కోసం ఎదురుచూస్తున్నట్టు వైద్యులు చెప్పారు.మరోవైపు ప్రాథమిక పరిశోధనలు భూగర్భజల కాలుష్యం, వాయు కాలుష్యం కారణం గానే క్యాన్సర్ కేసుల పెరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బలభద్రపురం దగ్గరలో ఉన్న గ్రాసిమ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే కాలుష్య కారకాలు నీటి నాణ్య, గాలి స్వచ్ఛతను ప్రభావితం చేస్తున్నాయనే ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామంలోని 25 ప్రదేశాల నుంచి నీటి నమూనాలను సేకరించి పరీక్ష కోసం పంపినట్టు అధికారులు చెబుతున్నారు. రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు.అయితే బలభద్రపురంలో పర్యావరణ కాలుష్యం కారణంగా క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరిగాయని.. ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపించాలని 'ప్రజల కోసం శాస్త్రవేత్తల బృందం' ప్రతినిధులు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్యకు లేఖ రాశారు. గ్రామంలో క్యాన్సర్ తీవ్రతను గుర్తించేందుకు నిపుణుల బృందాన్ని పంపాలని.. పరిశీలన నిష్పాక్షికంగా, శాస్త్రీయంగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో నమోదయ్యే సాధారణ కేసుల కంటే నాలుగు రెట్లు ఎక్కువగా గ్రామంలో కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. కానీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కలెక్టర్లు ప్రకటనలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని వాపోయారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రారంభం



**గుర్రంపోడు మార్చి 31,** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహో త్సవ మొదటి రోజు సందర్భంగా గణపతి పూజ పచ్చని మామిడి దో రణాలతో ఆలయానికి కట్టినారు.ఆలయ అర్చకులు మోపురి కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం లో భాగంగా సోమవారం ఆలయానికి పచ్చని దూరనాలతో అనంతరం గణపతి పూజతో ప్రారంభించడం జరిగింది. మంగ ళవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్, వైస్ చైర్మన్ వెలుగు బిక్షం ముదిరాజ్, విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## గర్నపెల్లి లో జరిగిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత కోనాపూర్



**కాజీపేట: మార్చి 31,** అయినవోలు మండలంలోని గర్నపెల్లి గ్రామంలో హాష్ 9 అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత కోనాపూర్, రన్నర్ గర్నపల్లి సంతోష్ 11 , విజేతలకు, అయినవోలు రెడ్డి సంఘం అధ్యక్షుడు చింతలపూడి హరికృష్ణ రెడ్డి 18000, ఫస్ట్ ప్రైజ్ కోనాపూర్ టీంకు అందించడం జరిగింది. రన్నర్ టీంకు మాజీ ఎంపీటీసీ శ్రీమతి బీంమౌనిక దేవేందర్ రెడ్డి 10000 అందించడం జరిగింది. థర్డ్ ప్రైజ్ మడికొండ టీంకు పిడుగు కొమురయ్య అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లు, క్రీడాకారులు, అభిమానులు, విన్నర్ టీం కెప్టెన్ నిఖిల్ అండ్ టీం, సంతోష్ 11 అండ్ టీం, తదితరులు పాల్గొన్నారు

## పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉగాది ప్రతిభా పురస్కారం అందుకున్న మురిపాక కాళిదాసు శర్మ యాజి



**పార్వతీపురం : మార్చి 31,** : ఉగాది పర్వదిన శుభసందర్భంగా లయన్స్ క్లబ్ పార్వతీపురం మన్యం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉగాది ఉత్సవా లులో పార్వతిపురం పట్టణానికి చెందిన ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురిపాక కాళిదాసు యాజి శర్మ కు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మరి యు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తో పాల్గొని అనంతరం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉగాది ప్రతిభ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాళిదాసు యాజి శర్మ మాట్లాడుతూ.. కలెక్టర్, ఎస్పీచేతుల మీదగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## ఉగాది పర్వదినాన ఉగాది పురస్కారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి



**పార్వతీపురం మన్యంజిల్లా : మార్చి 31** : పార్వతిపురం లైన్స్ కళ్యాణ మండపలో ఉగాది సందర్భంగా పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ . శ్యాంప్రసాద్ మరి యు జిల్లా ఎస్పి ఎస్ వి మాధవరెడ్డి పార్వ తిపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కొమిరి కృష్ణమూర్తి ఎచ్ సి 1273 తాను చేస్తున్న సేవలను గుర్తించి ఉగాది పుష్కారముతో సన్మానించడం జరిగినది. కృష్ణమూర్తి తాను ఈ పురస్కారం జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతుల మీద అందుకున్నందుకు చాలా ఆనందంగా సంతోషంగా ఉందని,నేను చేసిన సేవలకు గుర్తించి ఈ రోజున ఈ పురస్కారం నాకు ఇచ్చినందుకు నాతో పని చేసిన అధికారులు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ సోబిత, ఏ.ఎస్పి అంకిత సురన్ ,పెద్దలు ,జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ధ్వజ స్తంభం దాతలుగా గ్రామ యువకులు

**-సుమారు రెండు లక్షల వ్యయంతో ధ్వజ స్తంభం ఏర్పాటుకు యువకుల ముందడుగు**



**చెన్నారావుపేట: 31 మార్చి** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాల య ధ్వజ స్తంభం ప్రతిష్టాపనకు దాతలుగా ఓకే తరగతికి చెందిన గ్రామ యువకులు ముం దుకు వచ్చారు. ఆదివా రం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని యువకులు మండల నాగరాజు, దౌతపురం రఘు, పున్నం రవికుమార్, ఈర నవీన్, కుండే అఖిల్, బాదావత్ నాగరాజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజ స్తంభం సుమారు రెండు లక్షల రూపాయలతో ప్రతిష్టాపన చేస్తామని ఆలయ అర్చకులకు, కమిటీ సభ్యులకు తెలియజేశారు.కోనాపురం గ్రామంలోని ఒక తరగతికి చెందినటువంటి విద్యార్థులు కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు ధ్వజ స్తంభం ఏర్పాటుకు దాతలుగా ముందుకు వచ్చినటువంటి గ్రామ యువకులను కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అభినందించారు.

# యువతిపై అత్యాచారం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. ఊరకొండ మండల బిజెపి అధ్యక్షులు



**ఊరుకొండ : మార్చి 31,** :నాగర్ కర్నూల్ జిల్లా, ఊరుకొండ మండలంలో ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో మొక్కు లు తీర్చు కోవడానికి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఒక యువతి బంధువుతో కలిసి శనివారం సాయంత్రం దైవదర్శన అనంతరం రాత్రి అక్కడే నిద్ర చేసేందుకు సిద్ధమయ్యారు.ఈ క్రమంలో కాళ్లకృత్యాల కోసం సమీప గుట్ట ప్రాంతంలోకి యువతి వెళ్లగా అక్కడే మాటు వేసి ఉన్న యువకులు ఆమెను అడ్డుకున్నారు. రక్షణగా వెంట వెళ్లిన బంధువుపై దాడి చేసి చేతులు కట్టేసి యువతిని బలవంతంగా సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసిన విషయము విధితమే.

ఈ విషయం పట్ల దేవాదాయ సిబ్బంది ఇటు పోలీసు వ్యవస్థ మరియు ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి గుడి సమీపంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బిజెపి కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అదుపులోకి తీసుకున్న యువకుల పైన ఫోక్సో నిర్భయ ఇలాంటి చట్టాల కింద కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితుల వెనుక ఎంతటి బడా బాబులు ఉన్న ఉపేక్షించొద్దని డిమాండ్ చేశారు. ఊరుకొండ ఆంజనేయ స్వామి దేవుని పేరు ప్రతిష్టలు ఉన్నటువంటి ఆలయాన్ని అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మార్చొద్దు, ఆలయ ప్రతిష్టని దెబ్బతీయొద్దని మట్ట నరేష్ గౌడ్ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావతం కాకుండా ఆలయ ప్రతిష్ట దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఇటు ప్రజల పైన ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని నరేష్ గౌడ్ అన్నారు. దేవదాయ శాఖకు భక్తుల ద్వారా సమకూరునటువంటి డబ్బుతోటి మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖ పైన ఎంతైనా ఉన్నది అన్నారు

# బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెల్లడించిన మన్యం పార్వతీపురం జిల్లా ఏఎస్పీ అంకిత సురాణా



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,మార్చి 31,** ఇటీవల సాలూరు మండలం మామిడిపల్లి పంచాయతీ చిపురు వలస లో సంచలనం సృష్టించిన బాలిక జీడి తోట లో ఉరి వేసుకుని బలవన్మరణం కి పాల్పడినట్టు కేసు నమోదు అయ్యింది.తదుపరి పోలీసుల ఇన్వెస్టిగేషన్ లో హత్య గా తేలింది.బాలిక మెడపై గాయాలు తో అసలు దోషి ఏ 1 పెరుమాళ్ళ రాంబాబు అలియాస్ శ్రీరామ్ దత్తివలస కు చెందిన 26 ఏళ్ల యువకుడు తో 6 నెలల క్రితం సాలూరు మండలం పసు వుడువలస లో ఒక పెళ్లి ఫంక్షన్ లో ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. చరవాణి లో మాటలు కొనసాగాయి .ఇప్పుడు ప్రేమ ముదిరి పెళ్లి చేసుకోమని కోరింది.కానీ ఇంతకుముందే రాంబాబుకు పెళ్లి అయ్యింది.బాలిక తో పెళ్లి కి నిరాకరించాడు.గొడవలు జరిగాయి.మార్చి 26 న ఇద్దరూ శం డ్యాం వద్ద కలిశారు.పెళ్లి చేసుకుంటా అని చెప్పిన మోసగాడి మాటలు నమ్మి బాలిక విశాఖపట్నం వెళ్ళింది.అరిలోవ విశాఖ పట్నం లో బాలికను హతమార్చాడు.ఆసుపత్రి కి తీసుకెళ్ళి మరణించినట్టు తెలిశాక మిత్రుడు ఏ 2 సహాయం తో మోటారు బైక్ పై విశాఖపట్నం నుండి సాలూరు తీసుకొని వచ్చారు. మొహానికి తువ్వాలు కప్పారు.తరువాత ఏ3 మరో మిత్రుడు రామభద్రపురం వద్ద పెట్రోల్ అందించాడు.అక్కడ నుండి మామిడిపల్లి మండలం చిపురువలస చేరుకొని జీడి తోట లో జీడి చెట్టుకి నల్లని చున్ని తో బాలికకు ఉరి వేశారు.తదుపరి విశాఖపట్నం వెళ్ళిపోయారు. కాల్ డేటా, లొకేషన్, మొహాన్ని టవల్ తో కప్పినట్టు సీసీటీవీ ఫుటేజ్ అసలు ముద్దాయిలు దొరికేలా చేశాయి.పెళ్ళైన వ్యక్తి,మానవ మృగం వలన ఎంతో భవిష్యత్ ఉన్న బాలిక జీవితం అర్థాంతరంగా ముగిసిపో యింది. పిల్లల్ని పెంచేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.పెరిగిన టెక్నాలజీ,చేతి లో సెల్ ఫోన్ తో,యూట్యూబ్ లో గూగుల్ తో చిన్న వారికి ఎన్నో సంగతులు తెలుస్తున్నాయి.సినిమాలు,వెబ్ సిరీస్, సెల్ ఫోన్ లో ఆటలు, టీవీలలో వచ్చే నేరాలు ఘోరాల ప్రసారాలు చూసి మంచి నేర్చుకోవాలి.చెడు నేర్చుకుంటే ఫలితం ఇలానే ఉంటుంది. అమ్మాయిని ఫిజికల్ గా మెంటల్ గా బలంగా ఉండేలా తర్ఫీదు ఇవ్వాలి.అబ్బాయిలను కూడా అమ్మాయి ఒక ఆట బొమ్మ కాదు అని మంచి విలువలు తో పెంచితే ఇలాంటివి అరికట్టవచ్చు.

## రంజాన్ వేడుకలలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా: మార్చి. 31.**

:వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. పాల్గొన్నారు. మట్టేవాడ,ఎల్బీనగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి సురేఖ ముస్లిం సోదర – సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణు లందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.

## నాటుసారా ఆరోగ్యానికి హానికరం

### విలువైన జీవితం వృధా కారాదు



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,మార్చి 31,** :నాటుసారా ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా,మత్తు కు అలవాటు పడి వారి విలువైన జీవితాలు మందుబాబులు నాశనం చేసుకుం టున్నారు.సోమవారం సాలూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఆరు కేసులలో అందులో మూడు కేసులు నాటు సారా కేసులు,మరో మూడు కేజీలు లిక్కర్ కేసులు నాటు సారా కేసులో 158 లీటర్లు, లిక్కర్ కేసులు 78 లిక్కర్ బాటిల్ ను పార్వ తిపురం మన్యం జిల్లా ఏఎస్పీ అంకిత సురాణ మేడం ఆధ్వర్యంలో డిస్ట్రక్షన్ చేయడం జరిగింది.

## సీతారాముల కల్యాణం పత్రిక ఆవిష్కరనా చేసిన ఎనుముల కృష్ణారెడ్డి



**కల్వకుర్తి : మార్చి 31,**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి స్వగ్రా మం అయినటువంటి వం గూరు మండలం కొండా ెడ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 6 తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవ పత్రికను ఎనుముల కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి సోదరుడు అయిన ఎనుముల కృష్ణారెడ్డి గ్రామస్తులతో కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లాలు యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా కులదైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కురుమ కులస్తులు

**-కోనాపురం గ్రామంలోని కురుమ కులస్తులు ఉగాది పచ్చడిని వారి కుల దైవమైన బీరన్న దేవుడికి సమర్పించారు**



**చెన్నారావుపేట: 31 మార్చి** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామానికి చెందిన కురుమ కులస్తులు ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా వారి కుల దైవమైన బీరన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం నుండి డప్పులతో తమ ఇంటి వద్ద చేసిన ఉగాది పచ్చడిని బీరన్న దేవాలయానికి కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కులస్తులంతా ఉగాది పచ్చడిని తింటూ తమ జీవితంలో నూతన సంవత్సరం నుండి వెలుగులు, లాభాలు, విజయాలు రావాలని, పాడిపంటతో పాటు కుటుంబ సభ్యులు మరియు గ్రామం క్షేమంగా ఉండాలని బీరన్న దేవుడుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కురుమ కుల పెద్దమనిషి కోరే ప్రభాకర్,సారీ గొల్ల పోతరాజు వీరస్వామి, యూత్ అధ్యక్షుడు ఈర నవీన్, ఉపాధ్యక్షుడు పోతరాజు రాజు, ఈర చంద్రయ్య, కుండె రవి, ఈర సదయ్య, మండల రమేష్, మండల అశోక్, కంచు హరినాథ్, బుర్రి రవి, డాక రాజు, డాక జనార్ధన్, డాక కుమార్ స్వామి, పోతరాజు రాజకుమార్, పోతరాజు రాజమల్లు, కోరే రవి, కోరే కోటి, కోరే కట్టయ్య, మండల బక్కన్న, బుర్రి ఐలయ్య, కోరే రాజ్ కు మార్, పోతరాజు హరీష్, ఈర అనిల్, దయ్యాల కార్తీక్, ఈర రాకేష్, కుండే అరవింద్, పోతు రాజు మహేందర్, మరిపాల వెంకటేష్, డాక సుమంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారదాదేవి



**నర్సంపేట: 31 మార్చి** :వరంగల్ జిల్లా,నర్సంపేట మండ లం,గురిజాల గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ నిరంతరం బుక్కెడు బువ్వ తినడానికి అహర్నిశలు కష్టపడుతున్నారు అలాంటి పేదలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని, తెలంగాణలో ఉన్న పేదలందరికీ సన్నబియ్యం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో సుమారు 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు.కేవలం నియోజకవర్గంలో నెలకు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, గ్రామ ప్రజలు, నియోజకవర్గ నాయకులు, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

మంగళవారం, ఏప్రిల్ 01, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కల్వకుర్తి రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి :మార్చి 31,**
కల్వకుర్తి పట్టణంలో ఉన్న ఈద్గా లా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముస్లిం మైనారిటీలు నెల రోజులు ఉపవాస దీక్షలు చేసి జరుపుకొనే పవిత్ర మైన పండుగ రంజాన్ అని అన్నారు.ముస్లిం సోదరులు ఒకరితో మరొకరు ఆలింగనం చేసుకుని, చిన్న పెద్ద తేడా లేకుండా ఈద్ -ఉల్ -ఫితర్ (రంజాన్) పండుగని జరుపుకొన్నారు.

# కనీస సౌకర్యాలు సరిగా లేని కల్వకుర్తి బస్టాండ్



**కల్వకుర్తి మార్చి 31,**
నిత్యం ప్రయాణికులతో రద్దీ గా ఉండే కల్వకుర్తి బస్టాండ్ నేడు చెత్త, చెదరాలతో నిండి పోయింది. వాటితో పాటు మూత్ర శాలలు శుభ్రంగా ఉండక పోవడం తో దుర్వాసన వెదజల్లుతుంది. ప్రయాణికుల వద్ద పండుగ ల పేరుతో అధిక చార్జీలు వసూలుకు ముందు ఉండే, టి ఎస్ ఆర్ టి సి సంస్థ, వాటి యొక్క పరిసరాలను శుభ్రంగా ఉంచడం లో విఫలమవుతోంది. టెండర్ల ద్వారా ఆదాయం ఉన్న అప్పటికి, బస్టాండ్ మాత్రం ఏ అభివృద్ధికి నోచుకోట్లేదు.ప్రయాణికులకు నీటి సదుపాయం కూడా అంతంత మాత్రమే. దీనిపై ప్రయాణికులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. క్యాంటీన్ లలో అమ్మే తిను పదార్థాలు, వాటర్ బాటిల్స్ నాసిరకం అయిన వాటిపై ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఈ విషయం పై డి.ఎం ని వివరణ కోరగా ఆ చెత్త బస్ లో నుండి వచ్చినది కాదు అని, బయట వ్యాపారులు తెచ్చి పడేస్తున్నారు అనీ తెలిపారు.అలాగే అధిక ధరలు అమ్మే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.అధికారులు దృష్టి సారించి బస్టాండ్ ఆవరణ శుభ్రంగా ఉంచాలని ప్రయాణికులు ఒక ప్రకటన లో తెలిపారు.

# సైనిక్ గురుకుల ఫలితాలలో రాష్ట్రస్థాయి లో 9 వ ర్యాంకు సాధించిన విద్యార్థి గోగ్గర్ల రాజశేఖర్



**కౌటాల:మార్చి 31,**
:కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం మొగడ్ దగడ్ గ్రామానికి చెందిన విద్యార్థి గోగ్గర్ల రాజశేఖర్ సైనిక్ గురుకుల ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు అసిఫాబాద్ జిల్లా మొదటి ర్యాంకును సాధించాడు. గోగ్గర్లా పద్మాకర్ -రజిత దం పతుల కుమారుడు రాజశేఖర్ చిన్ననాటి నుండే చదువుల్లో రాణిస్తూ వస్తున్నాడు. తల్లిదం డ్రులు ప్రోత్సాహం ఉపాధ్యాయుల మోటివేషన్ తో సైనిక్ గురుకుల పాఠశాల పరీక్షలు రాశాడు. 29వ తేదీ శనివారం రోజున వెలబడిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడంతో మండల ప్రజలు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు సాధించి తమ గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చాడని గ్రామ ప్రజలు విద్యార్థి రాజశేఖర్ ను అభినందించారు. రాజశేఖర్ ఉన్నత చదువులు చదివి ఎదిగి తాను పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కౌటాల మండల ప్రజలు విద్యార్థిని అభినందించారు.

# ఉగాది పురస్కారం అందుకున్న వింజమూరి సుధాకర్



**:-తొర్రూరు** :విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా తొర్రూరు వాసి, సామాజిక సేవకులు వింజమూరి సుధాకర్ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఉగాదిని పురస్కరించుకొని తాజాగా రవీంద్ర భారతిలో గ్లోబల్ ఏంజెల్ జై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు సేవా స్రష్ట పేరిట ఉగాది పురస్కారాలను ప్రధానం చేశారు. వినియోగదారులకు వస్తు సేవల్లో తలెత్తే మోసాలపై చైతన్యం కల్పించడమే కాకుండా, బ్రాహ్మణ సమాజానికి, ఇతరులకు సేవలు అందిస్తున్న వింజమూరి సుధాకర్ కు ఉగాది పురస్కారం వరించింది. ఈ పురస్కారాన్ని సహస్రావధాని, పద్మశ్రీ మాడుగుల నాగపణి శర్మ చేతుల మీదుగా సుధాకర్ అందుకున్నారు. బొప్పా మహిళా విభాగం నాయకురాలు,ప్రముఖ సామాజికవేత్త, సైకాలజిస్ట్ యమునా పాఠక్ సుధాకర్ ను అభినందించారు.ఆయన ప్రస్తుతం వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ గా, బ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.ఈ పురస్కారం తన బాధ్యతను పెంచిందని, రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ పురస్కారం దోహదపడుతుందని తెలిపారు.

# 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తల్లికి తులాభారం



**మద్దూరు, (మార్చి 31) :** పెళ్లయిన కొన్ని రోజులకే పెళ్ళాం మోజులో పడి తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజుల్లో ఓ గ్రామంలో తల్లిని ప్రేమతో చూసుకోవడమే కాకుండా 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొడుకులతోపాటు కోడళ్ళు కూడా తమ సొంత తల్లిలా భావించి సోమవారం ఆమెకు తులాభారం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం గోర్లోని బావి గ్రామానికి చెందిన జంబుల లక్ష్మమ్మ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో ఆమె ఐదు మంది కుమారులు బాలకృష్ణయ్య, రాములు, వెంకటయ్య, భీమన్న, సహదేవులు వారి ధర్మపత్నీలతో కలిసి బంధువులను ఆహ్వానించి ఇంటిల్లిపాది సోమవారం పండుగ వాతావరణంలో తులాభారం నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. దీంతో వారిని పలువురు అభినందించారు.

# రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం

**రంగారెడ్డి జిల్లా :మార్చి 31,** రంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు గాను ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవాకేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలోమాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.

సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారీ,రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

రాజీవ్ యువ వికాసం అమలులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 92 వేల 492 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల, మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో




మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి ,ఈ బి సి యువతను కలెక్టర్ కోరారు.అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా మంత్రులు ,శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందుటకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పని చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2న మంజూరీ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుల ను స్వీకరించడంలో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు . ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్లైన్లో అనుమతించవద్దని, ఇది వరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తుల కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతోపాటు ,డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు . ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసుకోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు.

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, ఓ బి సి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని ,ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డి.ఆర్.డి.ఏ పిడి శ్రీలత, బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు కేశురాం, సంధ్యా రాణి, పద్మావతి, రాజేశ్వరి దేవి, నవీన్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు





**నిర్మల్:** పట్టణంలో కలెక్టర్ కార్యాలయంలోసోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, మైనార్టీ అధికారి మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజా కి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బో హైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి.రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడ తాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి.ఐరన్ పెంపురాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.కాల్షియం , ఐరన్





మాత్రమే కాదు, రాగులు అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి రాగులు చాలా మంచి ఆహారం. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడతాయి. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబ ద్ధకం సమస్యను నివారిస్తుంది . దీనిలోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయప డతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చర్మాన్ని, జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా కాపాడతాయి. శిశువులకు మరియు పిల్లలకు రాగి జావ, రాగి పిండితో చేసిన ఆహారాలు చాలా ఆరోగ్యకరమైనవి. వారి ఎదుగుదలకు మరియు అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.రాగి పిండితో రొట్టెలు చేసుకోవచ్చు. ఇవి చాలా రుచికరంగా ఉంటాయి, ఆరోగ్యకరమైనవి . రాగి సంగటి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో చాలా ప్రసిద్ధమైన వంటకం. రాగి పిండితో జావ తయారుచేసి ఉదయం లేదా సాయంత్రం తీసుకోవచ్చు. ఇది తేలికగా ఉంటుంది, ఆరోగ్యకరమైనది. రాగి పిండితో దోసలు , ఇడ్లీలు కూడా తయారుచేసుకోవచ్చు. ఇవి రుచిగా , ఆరోగ్యకరంగా ఉంటాయి. వీటితో చేసిన లడ్డులు తయారుచేసి పిల్లలకు ఇవ్వవచ్చు. రాగి పిండిని ఉపయోగించి బిస్కెట్లు , కేకులు కూడా తయారుచేసుకోవచ్చు.

# ఇంకోసారి 300 పరుగులు అంటే మూతి పగులుద్ది



ఈ సీజన్ ఐపీఎల్ ప్రారంభానికి ముందు సన్ రైజర్స్ హైదరాబాద్ టీం గురించి అందరు చాలా గొప్పగా చెప్పుకున్నారు. గతేడాది జరిగిన ఐపీఎల్‌లో ఆ జట్టు అద్భుతంగా రాణించి ఫైనల్‌కు చేరింది. దీంతో సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ టీంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.గతానికి భిన్నంగా చాలామంది అభిమానులు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మద్దతుగా నిలిచారు.క్రికెట్ అభిమానులు సైతం ఈ ఏడాది జరిగే ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ కప్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందరి అంచనాలకు తగ్గట్టుగానే సీజన్ తొలి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించింది.తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి తొలి మ్యాచ్‌తోనే బోణీ కొట్టింది.

ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఐపీఎల్‌లో చరిత్రలో రెండో అత్యధిక స్కోర్‌ను నమోదు చేసింది. అయితే ఇదే జోరును సన్ రైజర్స్ హైదరాబాద్ కొనసాగించలేకపోయింది. తర్వాత జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ సన్ రైజర్స్ ఓడిపోయింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ అన్ని రంగాల్లో హైదరాబాద్ జట్టు విఫలం అయింది. తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన హైదరాబాద్ బ్యాటర్లు, ఆ తర్వాత జరిగిన రెండు మ్యాచ్‌ల్లో తేలిపోయారు. అభిషేక్ శర్మ, హెడ్, ఇషాంత్ కిషాన్, నితీశ్ కుమార్ రెడ్డి,హెన్రిచ్ క్లాసెన్ వంటి అరవీర భయంకరమైన బ్యాట్స్‌మెన్లు జట్టులో ఉన్నారు. అయినప్పటికీ ఆ జట్టు బ్యాటింగ్ విభాగంలో రాణించలేకపోతుంది. ఇక బౌలింగ్ విభాగానికి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.బ్యాట్స్‌మెన్ల పిచ్చిలో పడి, జట్టులో ఉన్న అద్భుతమైన ప్లేయర్లను సన్ రైజర్స్ యాజమాన్యం వదులుకుంది. సందీప్ శర్మ, భువనేశ్వర్ కుమార్,నటరాజన్ వంటి స్టార్ బౌలర్స్‌ను హైదరాబాద్ జట్టు వేలంలో వదులుకుంది. గతంలో సన్ రైజర్స్ టీం లోస్కోరింగ్ మ్యాచ్‌ల్లో అనేకసార్లు విజయం సాధించింది. 130 పరుగల లక్ష్యాన్ని కూడా ఆ జట్టు కాపాడుకున్న మ్యాచ్‌లు ఎన్నో చూశాం. అలాంటిది ఇప్పుడు 200 పరుగులు కొట్టినా గెలుస్తామనే ధీమా ఎక్కడా ఆ జట్టులో కనిపించడం లేదు.జట్టు కమిన్స్ మినహా ఆ జట్టులో పెద్దగా పేరున్న బౌలర్లు ఎవరూ లేరు.ఏది ఏమైనా 300 పరుగుల మోజులో పడి సన్ రైజర్స్ హైదరాబాద్ టీం సర్వ నాశనం అవుతుందనేది అక్షర సత్యం. 300 పరుగుల గురించి కాకుండా, ఆ జట్టు గెలుపు గురించి ఆలోచిస్తే మంచిదనే క్రికెట్ పండితులు సూచిస్తున్నారు. మరి ఈ విషయాన్ని ఆ జట్టు యాజమాన్యం గ్రహిస్తుందో లేదో చూడాలి.

# ముంబై కోల్‌కతా.. స్వంత మైదానంలో ముంబైకి తొలి విజయం అందేనా



తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ఇతర మైదానాల్లో ఆడి ఓడిన ముంబై ఈ సీజన్‌లో తొలిసారి స్వంత మైదానం అయిన వాంఖడేలో బరిలోకి దిగుతోంది. సోమవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఇప్పటికే ఓ విజయం సాధించి జోరు మీదున్న కోల్‌కతాను ముంబై ఇండియన్స్ జట్టు ఎలా నిలువరిస్తుందో చూడాలి.వరుస పరాజయాలతో సతమమతమవుతున్న ముంబై ఇండియన్స్ జట్టు తొలి విజయం కోసం ఉవిళ్లూరుతోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ఇతర మైదానాల్లో ఆడి ఓడిన ముంబై ఈ సీజన్‌లో తొలిసారి స్వంత మైదానం అయిన వాంఖడేలో బరిలోకి దిగుతోంది. సోమవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఇప్పటికే ఓ విజయం సాధించి జోరు మీదున్న కోల్‌కతాను ముంబై ఇండియన్స్ జట్టు ఎలా నిలువరిస్తుందో చూడాలి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఈ సీజన్ ఓపెనర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ చేతిలో ఓటమి పాలైంది. అయితే ఆ తర్వాత పుంజుకుని రెండో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను సులభంగా ఓడించింది. ఇక, మరోవైపు ముంబై ఇండియన్స్ జట్టు.. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలోనూ, గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ ఓటమి పాలై పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉంది. మరి, ఈ రోజు మ్యాచ్‌లో ఏ జట్టు విజయం సాధిస్తుందో చూడాలి.ఐపీఎల్ చరిత్రలో ముంబై, కోల్‌కతా జట్లు ఇప్పటివరకు 34 సార్లు తలపడ్డాయి. అందులో ముంబై ఇండియన్స్ టీమ్ 23 మ్యాచ్‌ల్లో గెలిచింది. కోల్‌కతా కేవలం 11 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. ఇక, వాంఖడే స్టేడియంలో ముంబై టీమ్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు వాంఖడేలో ముంబై టీమ్ 85 మ్యాచ్‌లు ఆడింది. వాటిల్లో 53 సార్లు ముంబైనే విజయం వరించింది. 31 మ్యాచ్‌ల్లో ముంబై ఓటమి పాలైంది. ఒక్క మ్యాచ్ టైగా ముగిసింది. ఈ రోజు జరగబోయే మ్యాచ్‌లో ముంబై జట్టు కంటే కోల్‌కతా కాస్త బలమైన జట్టుగా కనబడుతోంది. బ్యాటింగ్‌లో కాస్త బలంగానే కనబడుతున్న ముంబై బౌలింగ్‌లో బలహీనంగా ఉంది. బుమ్రా లేని లోటు కనబడుతోంది.తుది జట్లు:ముంబై ఇండియన్స్ (అంచనా): రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), విల్ జాక్స్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాం డ్యా (కెప్టెన్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్,

సత్యనారాయణ రాజు.కోల్‌కతా నైట్ రైడర్స్ (అంచనా): క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), మోయిన్ అలీ, అజింక్య రహానే (కెప్టెన్), అంగ్‌క్రిష్ రఘువంశీ, వెంకటేష్ అయ్యర్, రింకు సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా.

# ఆర్‌ఆర్‌తో ఓటమికి కారణం అదే.. సీఎస్‌కే కెప్టెన్



ఐపీఎల్‌లో మంచి ట్రాక్ రికార్డు ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ తాజా సీజన్‌లో మాత్రం దారుణంగా తడబడుతోంది. సొంత మైదానంలో బెంగళూరు చేతిలో ఘోర పరాజయం తరువాత ఆదివారం రాజస్థాన్ రాయల్స్ చేతిలో కూడా పరాజయం పాలైంది. వరుస ఓటములపై సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ స్పందించారు. ప్రారంభంలో తమ బ్యాటర్ల తడబాటు, ఫీల్డింగ్ లోపాలు తమ ఓటమికి దారి తీశాయని అన్నాడు."మ్యాచ్ ప్రారంభంలో గొప్పగా ఆడలేకపోతున్నాము. ఫీల్డింగ్ తప్పుల కారణంగా మరో 8 - 10 పరుగులు ప్రత్యర్థికి ఇచ్చుకున్నాము. ఈ అంశాల్లో మేము మెరుగుపడాల్సి ఉంది" అని రుతురాజ అన్నాడు. ఇక నెం.3 స్థానంలో బ్యాటింగ్‌కు దిగడంపై కూడా రుతురాజ్ మాట్లాడాడు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఇలా చేశానని చెప్పాడు. "ఇంతకాలం మూడో స్థానంలో అజింక్యా వచ్చే వాడు. మిడిల్ ఓవర్స్‌ను రాయుడు చూసుకునేవాడు. దీంతో, కాస్త లేటుగా మ్యాచ్‌లోకి వచ్చి జట్టుకు స్థిరత్వం చేకూర్చేందుకు నేను ప్రయత్నిస్తే, మొదట్లో త్రిపాఠీ దిగితే బాగుంటుందని అనుకున్నాము" అని చెప్పాడు. ఆక్షన్ సందర్భంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, తనకు ఏ సమస్యా లేదని కూడా చెప్పాడు.ఇక తమ గెలుపుపై ఆర్ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ హర్షం వ్యక్తం చేశాడు. "ఓ 20 పరుగులు తక్కువగా చేశామని అనిపించింది. మిడిల్ ఓవర్స్‌లో బాగానే ఆడినా ఆ తరువాత కొన్ని వికెట్లు వేగంగా కోల్పోయాము. కానీ బౌలర్లు మా ప్లాన్‌ను చక్కగా అమలు చేశారు. గత రెండు మ్యాచులు చాలా కఠినంగా ఉన్నాయి. ఈ విజయం మాకు అత్యవసరం" అని అన్నాడు. ఆర్ఆర్ టీం ఫీల్డింగ్ వల్ల 20 పరుగుల మేర లాభం కలిగిందని చెప్పాడు.

# ఆర్బీఐ నుంచి బ్యాక్ టు బ్యాక్ గుడ్ న్యూస్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని వాణిజ్య బ్యాంకులకు రెపో రేట్ ప్రకారం డబ్బు అప్పుగా ఇస్తుంది. అంటే, కొన్ని చట్టబద్ధమైన చర్యల కారణంగా దేశంలో ద్రవ్యతను నిర్వహించడానికి ఆర్బీఐకి ఈ రేట్ ఉపయోగపడుతుంది. దీనికి తోడు ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడానికి ఆర్బీఐ ఉపయోగించే ప్రధాన సాధనాల్లో రెపో రేట్ ఒకటి. సాధారణంగా మనం బ్యాంక్ నుండి డబ్బు అప్పు తీసుకున్నప్పుడు, ఆ లావాదేవీకి సంబంధించి అసలు మొత్తంపై వడ్డీ వసూలు చేస్తారు కదా.. అదేవిధంగా, బ్యాంకులు కూడా నగదు కొరత సమయంలో ఆర్బీఐ నుండి డబ్బు అప్పు తీసుకుంటాయి. దీనిపై అవి కేంద్ర బ్యాంకుకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీ రేట్‌ను రెపో రేట్ అని పిలుస్తారు. రెపో రేట్, రివర్స్ రెపో రేట్లు బ్యాంకుల్లో నగదు నిల్వలపై ప్రభావం చూపుతాయి. తద్వారా బ్యాంకులు రుణాలిచ్చే సామర్థ్యంలో హెచ్చుతగ్గులు వస్తుంటాయి. ఇది భారత స్టాక్ మార్కెట్ పైనా ప్రభావం చూపుతుంది.ఇక, మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు, అయిదేళ్లలోనే ఎప్పుడూలేని విధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది ఫిబ్రవరిలో కీలక రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు మళ్లీ తాజాగా కేంద్ర బ్యాంకు మరోసారి పరపతి విధాన కమిటీ సమీక్ష నిర్వహించనుంది. ఈసారి కూడా రేట్ల కోత ఉండొచ్చనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రెపో రేటు50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే మంచిదన్న విశ్లేషణలూ వస్తున్నాయి. అయితే, ఏప్రిల్ 7-9 తేదీల మధ్య ఆర్‌బీఐ ద్వైపాక్షిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్వహించనుంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఏప్రిల్ 9న ఆర్‌బీఐ గవర్నర్ ప్రకటించనున్నారు.మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ గతేడాది సెప్టెంబరు నుంచి వడ్డీ రేట్లను 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. అదే సమయంలో భారత రెపో రేటు మాత్రం 25 బేసిస్ పాయింట్లు మాత్రమే దిగొచ్చింది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతున్న దృష్ట్యా ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేలా వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే మంచిదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం రెపో రేటు 6.25శాతంగా ఉంది. ఈ ఏడాది చివరికి దీన్ని 5.5 శాతానికి తీసుకొచ్చే అవకాశాలున్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా గ్లోబల్ రీసెర్చ్ అధ్యయనం చెబుతోంది. ఏప్రిల్‌తో పాటు జూన్, అక్టోబరు నెలల్లో నిర్వహించే సమీక్షల్లోనూ 0.25% చొప్పున ఆర్‌బీఐ రేట్ల కోత విధిస్తుందని అంచనా ఉంది. రానున్న కొన్ని నెలల పాటు రిటైల్ ద్రవ్యోల్బణం 4శాతం దిగువనే ఉండొచ్చని సదరు అధ్యయనం అంచనా వేసింది.

# సన్ రైజర్స్ కు హెచ్ సి ఎ వేధింపులు విచారణకు రేవంత్ ఆదేశం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్ ఆర్ హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై సీరియస్ అయ్యారు. ఈ అంశంపై ఇప్పటికే వివరాలు సేకరించిన సీఎం . దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డిజి కొత్తకోటను ప్రభుత్వం కోరింది. దర్యాప్తు తర్వాత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని మండిపడ్డారు.ఇదిలా ఉండగా.. 'పన్నెండేళ్లుగా హెచ్‌సీఏ తో కలిసి పనిచేస్తున్నాం.. కానీ, గత రెండు సీజన్ల నుంచి తమకు చాలా వేధింపులు ఎదురవుతున్నాయి. ఒప్పందం ప్రకారం ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరిగే సమయంలో హెచ్‌సీఏకు 10శాతం (3900) కాంప్లిమెంటరీ టికెట్లు కేటాయిస్తున్నాం.. 50సీట్ల సామర్థ్యం ఉన్న ఎఫ్12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు కూడా ఇస్తున్నాం. కానీ, ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమే అని పేర్కొంటూ, అదనంగా మరో బాక్స్‌లో 20 టికెట్లు కేటాయించాలని అడిగారు. దీనిపై తర్వాత మాట్లాడుకుందామని చెప్పినా వినడం లేదు. టికెట్లు ఇస్తేగానీ బాక్స్‌లు తెరవమంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు భరించడం మా వల్ల కాదు.. హైదరాబాద్ నుంచి వెళ్లిపోతాం' అంటూ ఇటీవల సన్ రైజర్స్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ లేఖ విడుదల చేశారు. తాజాగా దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు.

# కీలక సమయంలో ధోనీ అవుట్.. చెన్నై అభిమాని రియాక్షన్ చూస్తే

తాజా ఐపీఎల్‌లో ధోనీ కోసమే ఎంతో మంది స్టేడియంకు తరలివస్తున్నారు. ఆదివారం రాజస్తాన్ హోమ్ గ్రౌండ్ అయిన గువాహటి స్టేడియం కూడా పూర్తి పసుపుమయం అయిపోయింది. రాజస్తాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ చూసేందుకు చెన్నై అభిమానులు భారీగా తరలివచ్చారు.అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిపోయినా ఎంఎస్ ధోనీని అభిమానించే వారి సంఖ్య మాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా చెన్నై అభిమానులు ధోనీని తమ స్వంత వాడిలా చూసుకుంటారు. తాజా ఐపీఎల్ కూడా ధోనీ కోసమే ఎంతో మంది స్టేడియంకు తరలివస్తున్నారు. ఆదివారం రాజస్తాన్ హోమ్ గ్రౌండ్ అయిన గువాహటి స్టేడియం కూడా పూర్తి పసుపుమయం అయిపోయింది. రాజస్తాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ చూసేందుకు చెన్నై అభిమానులు భారీగా తరలివచ్చారు.ఈ మ్యాచ్‌లో సీఎస్కేను రాజస్తాన్ టీమ్ ఆరు పరుగుల తేడాతో ఓడించింది. గత కొంత కాలంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో చివర్లో వస్తున్న




ధోనీ ఈ మ్యాచ్‌లో మాత్రం కాస్త ముందుగానే వచ్చాడు. చెన్నై టీమ్‌ను గెలిపించేందుకు ప్రయత్నించాడు. ఒక సిక్స్, ఒక బౌండరీ బాది చెన్నై జట్టును గెలిపిస్తాడేమో అనిపించాడు. అయితే చివరి ఓవర్లో సందీప్ శర్మ బౌలింగ్‌లో హిట్‌మేయర్ పట్టిన అద్భుతమైన క్యాచ్‌కు అవుటయ్యాడు. 11 బంతుల్లో 16 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. మహేంద్ర సింగ్ ధోని అవుట్ కాగానే స్టేడియం మొత్తం సైలెంట్ అయిపోయింది.ధోనీ అవుటైన సమయంలో స్టేడియంలో ఉన్న ఓ అమ్మాయి ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. పసుపు రంగు జెర్సీ వేసుకున్న అమ్మాయి ధోనీ అవుట్ కావడంతో తన కోపాన్ని కంట్రోల్ చేసుకోలేకపోయింది చేతిని ముందుకు పెట్టి చాలా ఆగ్రహానికి గురైంది. ఆ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

# ముంబై ఇండియన్స్‌కు శుభవార్త.. మ్యాచ్ విన్నర్ వచ్చేస్తున్నాడా



వరుస పరాజయాలతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ టీమ్‌కు ఓ శుభవార్త. ఇప్పటికి ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూఓటమి పాలై పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉన్న ముంబైని ఆదుకునేందుకు మ్యాచ్ విన్నర్ వచ్చేస్తున్నాడు. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. నేషనల్ క్రికెట్ అకాడమీ బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. వెన్ను నొప్పి కారణంగా బుమ్రా ఈ ఏడాది జనవరి నుంచి క్రికెట్‌కు దూరమైన విషయం తెలిసిందే.ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసి గాయపడ్డాడు. ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా బౌలింగ్ చేయలేదు. ఆ తర్వాత కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా బుమ్రా దూరమయ్యాడు. తాజా ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ టీమ్ తరఫున ఆడుతున్న బుమ్రా జట్టుతో మాత్రం చేరలేదు. బుమ్రా లేకపోవడంతో ముంబై టీమ్ చాలా ఇబ్బంది పడుతోంది. ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఓడిపోయింది. బుమ్రా వస్తే ముంబై బౌలింగ్ కచ్చితంగా బలోపేతం అవుతుందని అందరూ నమ్ముతున్నారు.చాలా రోజులు క్రికెట్‌కు దూరమైన బుమ్రా మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సీఏలో శిక్షణ తీసుకుంటున్నాడు. అక్కడ బుమ్రా బౌలింగ్ చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే బుమ్రా పూర్తిస్థాయిలో కోలుకుంటేనే మైదానంలోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. బుమ్రా ఎప్పుడు మైదానంలోకి అడుగుపెడుతాడనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఏప్రిల్ మధ్యలో ముంబై జట్టుతో బుమ్రా చేరే అవకాశం ఉన్నట్లు తెలిపాయి.

# మలైకాకు కొత్త బాయ్‌ఫ్రెండ్.. 51 ఏళ్ల వయసులో మాజీ క్రికెటర్‌తో డేటింగ్



ప్రస్తుతం ఐపీఎల్ ఫీవర్ నడుస్తోంది. సామాన్యులతో పాటు సినీ ప్రముఖులు సైతం ఈ క్రికెట్ సీజన్‌ను అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు. కొందరు నేరుగా స్టేడియంకు వెళ్లి తమకు నచ్చిన జట్లకు మద్దతు తెలుపుతున్నారు. తాజాగా బాలీవుడ్ సీనియర్ భామ మలైకా అరోరా రాజస్తాన్ రాయల్స్‌కు మద్దతు ఇవ్వడానికి గువాహటిలోని స్టేడియంకు వెళ్లింది అయితే ఆమె అలా వెళ్లడం చాలా అనుమానాలకు కారణమవుతోంది. బాలీవుడ్ సెలబ్రిటీలు స్టేడియంకు వెళ్లి ఒక జట్టుకు మద్దతు ఇవ్వడం కొత్త విషయం కాదు.ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జెర్సీలో ఆ జట్టు డగౌట్‌లో మలైకా కనిపించింది. అయితే ఆమె పక్కన రాజస్తాన్ రాయల్స్ డైరెక్టర్ కుమార సంగక్కర కూడా ఉన్నాడు. మలైకా, సంగక్కర పక్కపక్కనే కూర్చోవడం, మాట్లాడుకోవడాన్ని పదే పదే చూపిండచంతో వారిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ వార్తలు మొదలయ్యాయి. చాలా కాలం అర్జున్‌కపూర్‌తో డేటింగ్ చేసిన మలైకా గతేడాది విడిపోయిన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి ఆమె ఫలానా వ్యక్తితో డేటింగ్ చేస్తోందంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఆ జాబితాలోకి సంగక్కర కూడా చేరాడు శ్రీలంక మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ కుమార సంగక్కరకు 2003లో వివాహం జరిగింది. అతని భార్య పేరు యెహాలి. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో సంగక్కర డేటింగ్ వార్తలు చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. కొంతమంది ఈ డేటింగ్ వార్తలను నమ్ముతుండగా, కొట్టిపారేశారు.

### బాలయ్యనాగార్జున కాంబోలో సినిమా రాకుండా 'మాట' అడ్డం వేసిన జూనియర్ ఎన్టీఆర్

నందమూరి బాలకృష్ణ తండ్రి నందమూరి తారకరామారావు, అక్కినేని నాగార్జున తండ్రి అక్కినేని నాగేశ్వరరావు ఎన్నో సినిమాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్ లో గుండమ్మకథ, మిస్సమ్మ, మాయాబజార్ లాంటి క్లాసికల్ మల్టీస్టారర్లు వచ్చాయి. తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంతకాలం ఈ సినిమాలు అలా నిలిచిపోతాయి. వీరిద్దరి తనయులు మాత్రం ఇంతవరకు కలిసి నటించలేదు. గతంలో ఓ ఇంటర్వ్యూలో నాగార్జున మాట్లాడుతూ బాలయ్యతో సినిమా ఎందుకు చేయలేదో కారణం చెప్పారు.



బాలకృష్ణ తనకు హిందీలో సూపర్ హిట్ అయిన చుప్ కే చుప్ కే సినిమా సీడీ పంపించారని, అది చూసిన తర్వాత ఆ సినిమాను తెలుగులో ఇద్దరం కలిసి చేద్దామన్నారు. తారక్ అలా కోరడంతో ఇది ఆగిపోయిందిహిందీలో అమితాబ్ బచ్చన్, ధర్మేంద్ర నటించారు. దీంతో తాను కూడా సీడీ చూసి సినిమా చేద్దామని నిర్ణయించుకొని ఒకే చెప్పానన్నారు. అయితే ఈలోగా జూనియర్ ఎన్టీఆర్ తనకు ఫోన్ చేశాడని, బాబాయ్.. నేను, నాగచైతన్య కలిసి గుండమ్మ కథ సినిమాను చేద్దామనుకుంటున్నామని, మీరు–బాలయ్య కలిసి మల్టీస్టారర్ చేస్తే ఆ ప్రభావం తమ చేశాడు.

# 'సికిందర్' థియేటర్ల గోడలు బద్దలు కొట్టి బయటపడుతున్న జనాలు




సల్మాన్ ఖాన్, రష్మిక జంటగా నటించగా, రంజాన్ పండగ సందర్భంగా విడుదలైన 'సికిందర్' సినిమా చూసిన ప్రేక్షకులు థియేటర్ల గోడలు బద్దలు కొట్టుకొని మరీ బయటపడుతున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండగను పురస్కరించుకొని సినిమాను విడుదల చేయడం సల్మాన్ ఖాన్ ఆనవాయితీ. దక్షిణాది దర్శకుల హవా కొనసాగు తుండటంతో ఈసారి మురుగదాస్ ను ఎన్నుకున్నాడు. తెలుగు సినీ దర్శకులెవరూ ఖాళీ లేకపోవడంతోనే అతను మురుగదాస్ ను ఎంచుకున్నాడుకానీ గతంలో ఉన్నంత ఫాంలో లేడు అనే విషయాన్ని మాత్రం సల్మాన్ ఖాన్ మర్చిపోయినట్లున్నాడు. దానికి ఇప్పుడు మూల్యం చెల్లించాల్సి వచ్చింది.ఒక్క సన్నివేశం కూడా లేదుఈ సినిమాకు రేటింగ్ ఇవ్వడం కూడా అనవసరమనే భావనలో సినీ విశ్లేషకులు, విమర్శకులు ఉన్నారు. అసలు ఏ కాలంలో ఉన్నాం.. ఏ కాలపు కథతో సినిమా తీశాడురా బాబూ అంటూ తలలను బద్దలు కొట్టుకుంటున్నారు. ఆర్య, త్రిష, జేడి చక్రవర్తి నటించిన 'సర్వం' సినిమా కచ్చితంగా గుర్తుకొస్తుంది. సొంతంగా ఓ కథ రాసుకొని నిజాయితీగా తీసివుంటే కనీసంలో కనీసమైనా ఫలితం ఉండేది. ఇక్కడ అది కూడా దక్కలేదు. విమానంలో హీరో మంత్రి కొడుకును కొట్టడంతో సినిమా ప్రారంభమవుతుంది. ఈ సన్నివేశంతోపాటు ఆ తర్వాత వచ్చిన సన్నివేశాలు చూసిన తర్వాత సినిమాకు వెళ్లినవారు కుర్చీలను బద్దలు కొట్టి, థియేటర్ గోడలను బద్దలు కొట్టుకొని మరీ బయటపడేంత దారుణంగా ఉన్నాయి.సల్మాన్ ఖాన్, రష్మిక జంట ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. వారి మధ్య కెమిస్ట్రీ అస్సలు లేదు. అసలు ఇది సల్మాన్ సినిమా నేనా? మురుగదాస్ తీశాడా? అంటూ లక్ష సందేహాలు వచ్చాయి. కనీసం సినిమా మొత్తం మీద ఒక్క సన్నివేశం కూడా సూపర్ అనిపించేలా ఏమాత్రంచేసుకోవచ్చు.

## అత్యాచారం కేసులో 'మోనాలిసా' డైరెక్టర్ అరెస్ట్.. హీరోయిన్ ను చేస్తానని చెప్పి పలుమార్లు..



ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా అరెస్ట్ అయ్యారు. అత్యాచారం కేసులో ఆయన్ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. హీరోయిన్ ను చేస్తానని మాయమాటలు చెప్పి ఓ యువతిపై అత్యాచారం చేసిన కేసులో డైరెక్టర్ సనోజ్ మిశ్రాను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్ ను కోర్టు తిరస్కరించింది. దీంతో పోలీసులు అతడ్ని సోమవారం ఉదయం అరెస్ట్ చేశారు. ఓ గ్రామానికి చెందిన యువతిని హీరోయిన్ చేస్తానని మాయమాటలు చెప్పి ఆమెపై పలుమార్లు అత్యాచారానికి సనోజ్ మిశ్రా పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆ యువతిని 2020లో టిక్ టాక్ లో పరిచయం అయ్యాడు. వీడియోలు బాగున్నాయి.. హీరోయిన్ ను చేస్తానని నమ్మించాడు. అలా ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. పలుమార్లు యూపీలోని ఝాన్సీ రైల్వే స్టేషన్ వద్ద ఇద్దరూ రహస్యంగా కలుసుకునేవారు.తనతో సెక్స్ చేయకపోతే తాను సూసైడ్ చేసుకుంటానని బెదిరించి.. పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అలా ఆమెకు మత్తుమందు ఇచ్చి కూడా చాలా సార్లు దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆ బాధితురాలు పేర్కొంది. బాధితురాలి వాంగ్మూలం మేరకు డైరెక్టర్ సనోజ్ మిశ్రాపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.ఇక మధ్యప్రదేశ్ ఇండోర్ లోని ఓ చిన్న మహాకుంభమేళాకు వచ్చింది .

## స్టార్ హీరోయిన్ అయ్యే ఛాన్స్ మిస్.. యాంకర్ గానే నెట్టుకొస్తున్న బ్యూటీ



చిత్ర పరిశ్రమలో ఎవరికి ఎప్పుడు అదృష్టం వరిస్తుందో ఎవరూ చెప్పలేరు. ఓవర్ నైట్ లోనే స్టార్లు అయిపోయిన వారు ఎందరో ఉంటే.. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉండి కూడా గుర్తింపునకు నోచుకోని వారు కూడా ఉన్నారు. అయితే పలు సినిమాల్లో నటించి హీరోయిన్ గా.. సహాయ నటిగా .. ఇలా పలు పాత్రల్లో నటించి ఇప్పుడు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బుల్లితెరపై సెటిల్ అయిపో యింది ఓ నటి. అయితే మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఆమె చేస్తున్న ప్రోగ్రాంలో పాల్గొన్న స్టార్ హీరో ఆమె గురించి ఇప్పుడు షాకింగ్ మారింది.

## నా బిడ్డను బలిపశువును చేయాలని చూస్తున్నారు

మలయాళ హిట్ చిత్రం 'లూసిఫర్'కు కొనసాగింపుగా వచ్చిన చిత్రం 'ఎల్2: ఎంపురాన్' మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విడుదలైన రోజు నుంచే వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే హీరో మోహన్‌లాల్ సోషల్ మీడియా వేదికగా క్షమాపణ చెప్పారు. తాజాగా దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తల్లి మల్లికఈ వివాదంపై స్పందించారు. తన కుమారుడు ఎవరినీ మోసం చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.
"ఈ విషయంపై స్పందించకూడదనుకున్నాడు. నా బిడ్డని కించపరిచేలా తప్పుడు కథనాలు చూసి బాధతో పోస్ట్ పెట్టాను.
ఎల్2:ఎంపురాన్' తెర వెనక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలుసు. పృథ్వీరాజ్ సుకుమారన్‌ను అన్యాయంగా నిందిస్తున్నారు. తప్పుడు కథనాలు రాస్తున్నారు. వాటిని చూసి ఓ తల్లిగా ఆవేదన చెందుతున్నా.



మోహన్‌లాల్, చిత్ర నిర్మాతలు ఎవరూ తమను పృథ్వీరాజ్ మోసం చేశాడని చెప్పలేదు. మోహన్‌లాల్ నాకు ఎన్నో రోజులుగా తెలుసు. తను నా తమ్ముడితో సమానం. నా కుమారుడిని ఎన్నో సందర్భాల్లో ప్రశంసించాడు. ఇప్పుడు ఆయనకు, నిర్మాతలకు తెలియకుండా కొందరు నా కుమారుడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అతడు ఎవరినీ మోసం చేయలేదు. ఈ సినిమాలో సమస్యలు ఉన్నాయంటే ఇందులో భాగమైన అందరికీ బాధ్యత ఉంటుంది. వారంతా కథ చదివారు. చిత్రీకరణ సమయంలో ఉన్నారు. అందరి ఆమోదంతోనే సినిమాగా తీశారు. రచయిత కూడా ఎప్పుడూ పక్కనే ఉన్నారు. అవసరమైతే డైలాగుల్లో మార్పులు చేసేవారు. కానీ, సినిమా విడుదలయ్యాక పృథ్వీరాజ్ మాత్రమే జవాబుదారీ ఎలా అవుతాడు?. మోహన్‌లాల్‌కు తెలియకుండా ఇందులో కొన్ని సన్నివేశాలు జోడించారంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదు. ఆయన కూడా సినిమా చూశారు. నా కుమారుడు ఎప్పుడూ ఎవరి వ్యక్తిగత నమ్మకాలను వ్యతిరేకించలేదు.. అలా ఎప్పటికీ చేయడు. నా బిడ్డ ఏంటో నాకు తెలుసు" అని మల్లిక పోస్ట్‌లో పేర్కొన్నారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు చేసింది.

# ఆ పని చేయడం ఇష్టం లేక 3 కోట్ల ఆఫర్ రిజెక్ట్ చేశాం..




బెట్టింగ్ యాప్స్ ముందు నమ్మిస్తాయి.. ఆ తర్వాత ముంచేస్తాయి అనడంలో సందేహం లేదు. కానీ ప్రస్తుత కాలంలో ఈజీ మనీ కోసం ప్రజలు ఎక్కువగా అలవాటు పడిపోతున్నారు. కష్టపడి పనిచేసే డబ్బులు సంపాదించడం కన్నా అడ్డదారులు తొక్కడం, లేదా బెట్టింగ్ ద్వారా డబ్బులను సంపాదించేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే కొందరు చివరకు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆన్లైన్ బెట్టింగ్ ల ఘటనలో పలువురు చనిపోయిన విషయం తెలిసిందే. కానీ ఇలాంటి యాప్స్‌ను బుల్లితెర సెలబ్రిటీల నుంచి సినిమా స్టార్స్ వరకు కూడా ప్రమోట్ చేస్తున్నారు.ఈ క్రమంలోనే తెలంగాణ సర్కారు బెట్టింగ్ యాప్స్ పై కొరడా ఝుళిపిస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తోన్న 11 మంది సెలబ్రిటీలకు పోలీసులు షాక్ ఇచ్చారు. ఈ మేరకు పంజాగుట్ట పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు. కేసులు నమోదు చేసిన వారిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, టీవీ నటులు ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, యాంకర్ శ్యామల, రీతూ చౌదరి, ఆర్టిస్ట్ సురేఖా వాణి కుమార్తె సుప్రీత సహా పలువురుపై కేసు ఫైల్ చేశారు. పలువురు ఇప్పటికే విచారణకు కూడా హాజరయ్యారు.అయితే ప్రభుత్వం యాక్షన్ తీసుకోవడంతో పలువురు ప్రముఖులు ఈ ప్రమోషన్స్ కి దూరంగా ఉంటున్నారు. ఈ మేరకు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయమని తనను కూడా సంప్రదించారని నటుడు, బిగ్‌బాస్ విన్నర్ శివబాలాజీ తెలిపారు. తన భార్య, నటి మధుమితతో కలిసి ఇటీవల ఓ సాంగ్ చేశాడు శివ బాలాజీ. ఈ పాట రిలీజైన తరుణంలో వీరిద్దరూ ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్స్ గురించి మారింది.


## ఆ హీరోతో అడ్డంగా దొరికిపోయిన రష్మిక

గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేసూనే ఉన్నాయి.త్వరలోనే వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి.విజయ్ దేవరకొండ – రష్మిక మొదటగా 'గీత గోవిందం'లో కనిపించారు. ఈ సినిమాలో వీరి మధ్య కెమిస్ట్రీ అదిరి పోయింది.ఆ తర్వాత ఈ జంట 'డియర్ కామ్రేడ్' సినిమాలో కూడా కనిపించి మెప్పించారు. బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా జోడి నిలవడంతో విజయ్ దేవరకొండ – రష్మికలపై అనేక పుకార్లు షికార్లు చేశాయి.ముంబై ఎయిర్ పోర్టులో విజయ్, రష్మిక ఒకరి తర్వాత మరొకరు కనిపించడం .. ఆ వెంటనే ఒకే మాల్దీవుల్లో రష్మిక ,విజయ్ వేర్వేరుగా దర్శనం ఇవ్వడంతో.. వీరిద్దరు డేటింగ్‌లో ఉన్నారనే అభిప్రాయానికి వచ్చేశారు. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తూనే ఉన్నారు.



అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తూనే ఉన్నాయి.ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫోటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు.మరోసారి ఈ జంట ఒకే చోట దర్శనం ఇచ్చారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.ఈక్రమంలోనే విజయ్ దేవరకొండ కొత్త సినిమాపై రష్మిక ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాజాగా ఈ జంట మరోసారి కలిసి దర్శనం ఇచ్చారు.ముంబైలో రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ కలిసి కనిపించారు. ఈ ఇద్దరూ కలిసి భోజనం చేయడానికి ఓ హోటల్‌కు వెళ్లారు. మొదట రష్మిక రెస్టారెంట్‌లోకి వెళ్లగా, కొద్దిసేపటి తర్వాత విజయ్ దేవరకొండ మాస్క్, టోపీ ధరించి ఎవరికీ కనిపించకుండా రెస్టారెంట్ వెనుకవైపు నుంచి వచ్చాడు.ఇది గమనించిన ఫొటోగ్రాఫర్లు వీరి ఫొటోలను తీయడంతో అసలు విషయం బయటకు వచ్చింది. ఆమె అభ్యర్థన మేరకు కాసేపు మాస్క్ తీసి ఫోజులిచ్చింది. వారు ఫోటోలు తీస్తూనే ఉన్నా ఆమె పట్టించుకోకుండా రెస్టారెంట్‌లోకి వెళ్లిపోయింది. ఇలా వీరిద్దరు మరోసారి ఇలా దొరికిపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీంతో వీరి బంధంపై మళ్లీ పుకార్లు మొదలయ్యాయి. ప్రస్తుతం వీరి ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## గుడ్ న్యూస్ చెప్పిన సమంత.. కొత్త జర్నీ స్టార్ట్ అంటూ పోస్ట్




హీరోయిన్ సమంత ఈ మధ్య తరుచూ వార్తల్లో నిలుస్తున్నారు. గతంలో కంటే ఇప్పుడు ఎక్కడ మీడియాలో నిలవడానికి ఆమె ప్రాధాన్యత ఇస్తున్నట్టు కనిపిస్తోంది.అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా సమంత ఎదిగారు. ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి హీరోలతో సమంత నటించారు. ఇదే సమయంలో తమిళంలో కూడా నటించి మంచి గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె వైవాహిక జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంది.నాగ చైతన్యతో విడాకులు అనంతరం సమంత చాలా ఇబ్బందులను ఫేస్ చేసింది. ఆమె అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డారు .మయసైటీస్ వ్యాధి కారణంగా కొంతకాలం సమంత సినిమాలకు దూరంగా ఉన్నారు. మయసైటీస్నయం కావడంతో సమంత తిరిగి సినిమాల్లో నటిస్తున్నారు.ప్రస్తుతం వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ముఖ్యంగా నాగచైతన్యతో విడిపోయిన తర్వాత చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తుందామె. ఈక్రమంలోనే బాలీవుడ్ 'సిటాడెల్ (హనీ, బన్నీ)' అనే వెబ్ సిరీస్‌లో నటించారు.ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ హీరోగా నటించాడు.ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. హీరో వరుణ్ ధావన్‌తో ఘాటైన లిప్ లాక్ సన్నివేశాల్లో సమంత నటించారు. తన మాజీ భర్త నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్నారు. హీరోయిన్ శోభిత ధూళిపాళను నాగ చైతన్య ప్రేమించి వివాహం చేసుకున్నాడు. సమంత మాత్రం సింగిల్‌గానే తన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఆ మధ్య సమంత రెండో పెళ్లిపై అనేక గాసిప్స్ తెర మీదకు వచ్చాయి. అయితే అవి కేవలం ప్రచారం వరకు అయ్యాయి.

## గుమ్మాడి గుమ్మాడి ఆడిందంటే అమ్మాడి.. బుజ్జితల్లి 'క్లింకార' ఫేస్ చూశారా



మెగా ఇంటి మణిదీపం ఆ బుజ్జితల్లి 'క్లింకార'. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతుల గారాల పట్టి క్లింకార. కోట్ల మంది మెగా అభిమానులు క్లింకారను ఒక్కసారైనా చూడాలని తెగ ఉవ్విళ్లూరుతుంటారు. అయితే తాజాగా ఉగాది పర్వదినం సందర్భంగా రామ్ చరణ్ సతీమణి ఉపాసన తన ఇన్ స్టాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ప్రధాన ఆకర్షణగా మెగా ప్రిన్సెస్ క్లింకార నిలిచింది. క్లింకార పింక్ డ్రెస్ లో నాయనమ్మ పక్కన కూర్చొని ముద్దు ముద్దుగా పూజ చేస్తోంది. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. క్లింకార పద్ధతిగా అమ్మ, నాయనమ్మ పక్కన కూర్చుని పూజ చేసిన వీడియో చూసి మెగా ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.అయితే క్లింకార పుట్టినప్పటి నుంచి క్లింకార ఫేస్ చూడాలని ఆశపడిన ఫ్యాన్స్ కు మాత్రం మరోసారి చేదు అనుభవమే ఎదురైంది. మెగా ఫ్యాన్స్ కు మళ్లీ నిరాశే మిగిలింది. ఈసారి కూడా క్లింకార ఫేస్ కనిపించకుండా.. జాగ్రత్త పడ్డారు. సైడ్ యాంగిల్స్ లో వీడియో తీశారు. అయినప్పటికీ కాస్త కనిపిస్తుండడంతో మెగాభిమానులు సెలబ్రేషన్స్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పిక్స్ వైరల్ అవుతున్నాయి.రామ్ చరణ్, ఉపాసన కామినేనిల వివాహం 2012 జూన్ 14న హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. పెళ్లయిన 11 ఏళ్లకు వీరికి పాప పుట్టింది. 2023 జూన్ 20న క్లింకార జన్మించింది. దీంతో మెగా ఇంట్లో సెలబ్రేషన్స్ జరిగాయి. ఆ సమయంలో అభిమానులు సైతం పెద్ద ఎత్తున పండగలే జరిపారు. క్లింకార కనబడింది.



## దీపం ఉండగానే...

ఒకే ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకుంది అందాల భామ వైష్ణవి చైతన్య యూట్యూబ్ వీడియోలు చేసుకుంటూ మంచి టాలెంట్ ఉందనే పేరు సంపాదించుకున్న ఈ చిన్నది కొన్ని సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్స్‌లో మెరిసింది. "గీత గోవిందం, అల వైకుంఠపురములో, టక్ జగదీష్" సినిమాల్లో తన నటనతో ఆకట్టుకుంది. 'బేబీ' హీరోయిన్ గా మారిపోయి సెన్సేషన్ సృష్టించింది. తన అద్భుతమైన యాక్టింగ్‌తో కుర్రకారు దించేసింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com